## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 సంచిక : 254 మంగళవారం 26- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349


# రైతు రుణాల మాఫీ...

## విజయ్ మరో కీలక నిర్ణయం




**చెన్నై: మే 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రైతులకు ఉపశమనం కలిగించే కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు కోఆపరేటివ్ బ్యాంక్ నుంచి తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్టు సోమవారంనాడు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ ప్రకారం రూ.50,000 వరరూ పంట రుణాలు తీసుకున్న సన్నకారు రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేస్తారు. రూ.50 వేలకు పైబడి తీసుకున్న

2లో

# భరిస్తాం.. సహిస్తాం..

## అవసరమైతే తాట తీస్తాం.

**ఇంటర్నెట్ డెస్క్:** జనసేన పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుల రాజకీయాలు, ప్రత్యర్థి పార్టీల విమర్శలు, పార్టీ అంతర్గత పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు.తమిళనాడులో రాజకీయాలు చాలా సాఫీగా సాగిపోయాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అక్కడి రాజకీయాలను చూస్తే అసూయ కలిగేంత సులభంగా జరిగాయని అన్నారు. తాను పదేపదే కులం గురించి మాట్లాడుతున్నానని కొందరు విమర్శిస్తున్నారని పేర్కొన్న పవన్.. తాను ఎప్పుడైనా కుల నాయకుడినని చెప్పానా? మిగతా పార్టీ నేతలు కులం గురించి మాట్లాడటం లేదా? అంటూ ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టే మనస్తత్వం సమాజానికి మంచిది కాదని సూచించారు.

**బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదు?**

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన చర్చలపై కూడా ఆయన స్పందించారు. 'నేను



అమిత్ షాతో మాట్లాడిన విషయాలు బయటవాళ్లకు ఎలా తెలుస్తాయి? ఏపీ బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదు? వైసీపీ నేత జైలుకెళ్లాలని నేను ఎందుకు కోరుకుంటాను? ఒక నాయకుడు జైలుకెళ్తే జనసేన ఎదుగుతుందా?' అంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర హోంమంత్రితో రాష్ట్ర అభివృద్ధి అంశాలపైనే మాట్లాడతాం.. ఇలాంటి ఆరోపణలు చేయడం

2లో



# ఎన్టీఆర్‌తో ఆ సినిమా ఇప్పుడు చేస్తే.


**మే 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రెండు భారీ డిజాస్టర్స్‌లో ఉన్నప్పుడు 'టెంపర్' వంటి సినిమా చేశానని అన్నారు నటుడు, నిర్మాత బండ్ల గణేష్నటుడు రాజా రవీంద్ర హోస్ట్ చేస్తున్న పాడ్ క్యాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న బండ్ల గణేష్.. ఎన్టీఆర్‌తో చేసిన రెండు సినిమాల గురించి చెప్పుకొచ్చారు. మరీ ముఖ్యంగా ఎన్టీఆర్, పూరీ కాంబోలో ఆయన నిర్మించిన 'టెంపర్' చిత్రం కనుక.. ఇప్పుడు వచ్చి ఉంటే మాత్రం ఈజీగా రూ. 1000 కోట్ల కలెక్షన్స్ రాబట్టేదని,

2లో

# ఎబోలా ముప్పు..

## ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించిన కేంద్రం

**ఇంటర్నెట్ డెస్క్:** ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబొరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు.మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే



119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభించిందని కూడా పరీక్షల్లో తేలింది. మే 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం, ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.




# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు

**ఇంటర్నెట్ డెస్క్:** కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సీజేపీ ఎక్స్ అకౌంట్‌ను కేంద్రం బ్లాక్ చేయడాన్ని సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జాతీయ భద్రత పేరిట తమ అకౌంట్‌ను స్తంభింపజేయడాన్ని సవాలు చేశారు. అభిజిత్ తరపున అడ్వకేట్ నకుల్ గాంధీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు ఈ వారంలోనే విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, సీజేపీ అకౌంట్‌తో జాతీయ భద్రతకు ముప్పు ఉన్నట్టు ఇంటెలిజెన్స్ బ్యూరో ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్రం సీజేపీ ఎక్స్ అకౌంట్‌ను బ్లాక్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సీజేపీ అకౌంట్‌ను ఎక్స్ బ్లాక్ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గత నెలలో ఆన్‌లైన్‌లో సెటైరికల్ ఉద్యమంగా మొదలైన సీజేపీ యూవతలో భారీ పాప్యులారిటీ సొంతం చేసుకుంది. ఎక్స్ వేదికగా వేల మంది ఫాలోవర్లు వచ్చారు. ఇన్‌స్టాలో కూడా సీజేపీకి లక్షల్లో ఫాలోవర్లు వచ్చిపడ్డారు. యూఎస్‌ఏలో ఉంటున్న దీప్కే సీజేపీని పొలిటికల్ సెటైర్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే.



# విశాఖ ఉక్కు భూములు ఆక్రమించాలని జగన్ కుట్ర:

**శ్రీకాకుళం, మే 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖ ఉక్కును నిర్వీర్యం చేయాలని గత వైసీపీ ప్రభుత్వం చూసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసి.. ఆ విలువైన భూములను ఆక్రమించుకోవాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కుట్ర పన్నారని పేర్కొన్నారు. అధికార దాహంతో ఉక్కు భూములను ఆక్రమించాలని వైఎస్ జగన్

2లో

# చెన్నై ఆయిల్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం..




**చెన్నై,మే 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు రాజధాని చెన్నై పరిధిలోని మణలి ప్రాంతంలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. లక్ష్మీనగర్ లోని ఒక ప్రైవేట్ ఆయిల్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం లో భారీగా నిల్వ ఉంచిన ఆయిల్ బ్యారెళ్లు వరుసగా పేలిపోయాయి. ఈ ప్రమాదంలో ఒక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. గోదాంలో దాదాపు

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా
వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# రైతు రుణాల మాఫీ... విజయ్ మరో కీలక నిర్ణయం

రుణాలకు 50 శాతం మాఫీని ప్రకటించారు.
ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమీపంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం 2025 మే 1 నుండి 2026 ఫిబ్రవరి 28 మధ్యకాలంలో సహకార బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు మాత్రమే తాజా రుణమాఫీ వర్తిస్తుంది. ప్రభుత్వ నిర్ణయంతో 14.22 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, రాష్ట్ర ఖజానాపై రూ.2,044 కోట్ల భారం పడుతుందని విజయ్ తెలిపారు.

మేకేదాటు ప్రాజెక్టుపై సమీక్ష

కావేరీ నదిపై కర్ణాటక ప్రతిపాదిత మేకేదాటు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వ ఏవిధంగా స్పందించాలనే దానిపై కూడా ముఖ్యమంత్రి విజయ్ ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించారు. కర్ణాటక ప్రతిపాదనను తమిళనాడు వ్యతిరేకిస్తూ వస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రాలకు రావాల్సిన జలాలపై ప్రభావం పడుతుందని, రైతులకు నష్టం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వ వాదనగా ఉంది. కర్ణాటకలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల భూమిపూజ జరగడం, ఈ వివాదంపై లీగల్ స్టాటస్‌ను విజయ్ సమావేశంలో అధికారులు సమీక్షించారు. కోర్టు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుని సమగ్ర సంప్రదింపుల అనంతరం తీసుకోవాల్సిన లీగల్ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మంత్రి ఎన్.ఆనంద్, ఆధవ్ ఆర్జున, ఆర్.నిర్మల్‌కుమార్, అడ్వకేట్ జనరల్ విజయ్ నారాయణ్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భరిస్తాం.. సహిస్తాం.. అవసరమైతే తాట తీస్తాం.

వ్యవస్థను అవమానపరచడమేనని పవన్ అన్నారు. తాను అమిత్ షాను కలిసింది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. 'నేను అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. శత్రువు బలంగా ఉన్నప్పుడే ఎదుర్కొంటా.. బలహీనులను కాదు' అని వ్యాఖ్యానించారు. 'మాకు కూడా కోపాలు, బాధలు ఉంటాయి. చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది.. భరిస్తాం.. సహిస్తాం.. అవసరమైతే తాట తీస్తాం' అంటూ పవన్ హెచ్చరించారు.

రాష్ట్రం కోసం సర్దుకుపోతున్నా..

పదవులు వచ్చిన తర్వాత చాలా మంది జనసేన నాయకులు మెత్తబడిపోయారని, అలాంటి నాయకులు జనసేనకు అవసరం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'మీ ఎదుగుదల కోసం నన్ను వాడుకోవద్దు. శత్రువులు బయట ఎక్కడో లేరు.. మన పార్టీలోనే ఉన్నారు' అంటూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనలో ఉండగలిగేవాళ్లు మాత్రమే పార్టీలో ఉండండి అని స్పష్టం చేశారు. తాను టీడీపీ కోసం కాదు.. రాష్ట్రం కోసం సర్దుకుపోతున్నా.. అంటూ వ్యాఖ్యానించారు. ఇకపై జనసేన కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, వ్యక్తిగతంగా విమర్శిస్తే అదే స్థాయిలో బదులిస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

# ఎన్టీఆర్‌తో ఆ సినిమా ఇప్పుడు చేస్తే.

అలాంటి కంటెంట్ అందులో ఉందని బండ్ల చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో బండ్ల గణేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌కు రెండు బ్లాక్‌బస్టర్స్ సినిమాలను ఇచ్చాను. ఆయన వరుస పరాజయాల్లో ఉన్నప్పుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో 'బాద్‌షా' చేశాను. 'రామయ్యా వస్తవయ్యా, రభస' వంటి భారీ డిజాస్టర్ల తర్వాత పూరీతో కలిసి 'టెంపర్' సినిమా చేశాను. 'టెంపర్' గురించి చెప్పాలంటే.. ఆ కథ వినగానే, కచ్చితంగా మరో 'గబ్బర్ సింగ్' సినిమా అవుతుందని పూరీ అన్నారు. ఆయన చెప్పినట్టే ఆ సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యింది. 'బాద్‌షా' సినిమా కూడా అప్పటి వరకు ఎన్టీఆర్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.

'బాద్‌షా' తర్వాత ఎన్టీఆర్ 'రామయ్యా వస్తావయ్యా', 'రభస' సినిమాలు చేశారు. అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అప్పుడు నేను 'టెంపర్' అనే బ్లాక్ బస్టర్ సినిమా చేశా. వక్కంతం వంశీ 'టెంపర్' కథ చెప్పగానే.. ఇది పెద్ద హిట్టు అవుతుందని అనిపించింది. అదే విషయం వంశీకి కూడా చెప్పా. ఇక పూరీ జగన్నాథ్‌కు ఈ కథని పార్క్ హయాత్‌లో వినిపించాం. కథ విని షాకవడమే కాకుండా.. మరో 'గబ్బర్ సింగ్' అవుతుందని అన్నారు. నిజంగా, ఆ సినిమా కనుక ఇప్పుడు తీస్తే మాత్రం రూ.1000 కోట్లు ఈజీగా చేస్తుంది. ఎన్టీఆర్ నట విశ్వరూపం ఆ సినిమాలో చూడొచ్చని బండ్ల గణేష్ చెప్పుకొచ్చారు.

# విశాఖ ఉక్కు భూములు ఆక్రమించాలని జగన్ కుట్ర: మంత్రి అచ్చెన్నాయుడు

చూశారని మండిపడ్డారు. తన స్వార్థం కోసం వైఎస్ జగన్ ఎవరినైనా బలి చేస్తారన్నారు. సోమవారం శ్రీకాకుళంలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారని తెలిపారు. ఈ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రాన్ని ఒప్పించి రూ.15 వేల కోట్ల నిధులను సీఎం చంద్రబాబు మంజూరు చేయించారని గుర్తు చేశారు.సీఎం చంద్రబాబు ఓ బ్రాండ్ అని అభివర్ణించారు. సీఎం చంద్రబాబు విజన్‌కు ఆకర్షితులైన పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. గూగుల్, రిలయన్స్, మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని చెప్పారు. గత వైసీపీ పాలనలో కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను వేధించడమే కాకుండా.. భయభ్రాంతులకు గురి చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వైసీపీని శాశ్వతంగా పాతాళానికి పంపుతామని స్పష్టం చేశారు.

వైసీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారు.. రాష్ట్రానికి దండం పెట్టి వెనుదిరిగారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నీకెంత – నాకెంత అన్నట్లుగా పాలన సాగేదని వివరించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీకి స్థానం లేదని కుండబద్దలు కొట్టారు. అధికారం కోసం సొంత బాబాయినే అడ్డంగా నరికేశారని వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చెన్నై ఆయిల్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

లక్ష లీటర్ల ముడి చమురు (క్రూడ్ ఆయిల్) నిల్వ ఉన్నట్లు సమాచారం. మంటల తీవ్రతకు ఆయిల్ బ్యారెళ్లు పెద్ద శబ్దాలతో పేలుతూ, దాదాపు 60 అడుగుల ఎత్తు వరకు పైకి ఎగిరిపడ్డాయి. ప్రమాద స్థలం నుంచి దట్టమైన నల్లటి పొగ మైళ్ల దూరం వరకు వ్యాపించడంతో మణలి, దాని పరిసర ప్రాంతాలు దట్టమైన పొగతో నిండిపోయాయి. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న వెంటనే మణలి, ఎన్నూర్, మాధవరం ప్రాంతాల నుంచి భారీగా ఫైర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. అయితే, ఆయిల్ బ్యారెళ్లు నిరంతరాయంగా పేలుతుండటంతో అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఆరు గంటలుగా సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. సాధారణ నీటితో ఆయిల్ మంటలు అదుపు కాకపోవడంతో, రసాయన నురుగు కలిపిన నీటిని ఉపయోగించి మంటలను అణచివేసేందుకు రెస్క్యూ టీమ్స్ రంగంలోకి దిగాయి. ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస భద్రతా ప్రమాణాలు, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండానే నివాస ప్రాంతాలకు సమీపంలో ఇలాంటి ప్రమాదకరమైన ఆయిల్ గోదాంలను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రమాద స్థలంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతుండగా, పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస భద్రతా ప్రమాణాలు, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండానే నివాస ప్రాంతాలకు సమీపంలో ఇలాంటి ప్రమాదకరమైన ఆయిల్ గోదాంలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# ప్రతి నెల 4 వ బుధవారం విభిన్న ప్రతిభావంతుల కు మరియు గిరిజన సమస్యల పై జిల్లా కలెక్టరేట్ నందు ప్రత్యేక పి జి ఆర్ ఎస్ : జిల్లా కలెక్టర్



ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 4 వ బుధవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. గతంలో ప్రతి నెల నాలుగో శుక్రవారం విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజనుల సమస్యల పరిష్కారం చేయుట కోసం జిల్లా కలెక్టరేట్ నందు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిదేని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు వన్ మంత్ ఫోర్ విజిట్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో ఇంకా పై ప్రతి నెల 4 వ బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజనుల సమస్యలకు సంబంధించి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు.

# బాపట్లలో అగ్నికిలల్లో రెండు పూరిళ్లు దగ్ధం, బీరువాలో దాచిన నగదు బూడిద, బోరున విలపించిన కుటుంబం



ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) **బాపట్ల మండలం మున్నంవారిపాలెంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధం కాగా బీరువాలో దాచిన నగదు బూడిద పాలైనది.** కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, రెండు మూడు రోజుల క్రితమే ఎద్దులను అమ్మగా వచ్చిన డబ్బును బీరువాలో భద్రపరిచినట్లు తెలిపారు. అయితే ఆకస్మికంగా చెలరేగిన మంటల్లో వంట సామాగ్రి, బట్టలు, దాచిన నగదు సైతం కాలిపోయాయని చెబుతూ కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే జరగకూడనిది జరిగిపోయిందని కన్నీటిపర్యంతమైనారు. ఇక ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్లను కుటుంబ సభ్యులు, స్థానికులు చాకచక్యంగా బయటకు తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పినట్లు గ్రామస్థులు తెలిపారు. లేకపోతే మరింత భారీ నష్టం జరిగే అవకాశముండేదని స్థానికులు పేర్కొన్నారు.
ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

# 6 పదుల వయసులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ విజేతకు ఘన సన్మానం :

## సన్మాన పత్రం బహుకరించిన డాక్టర్ విజయ రత్నం



ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) **సాల్వేషన్ ఆర్మీ** హాస్టల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ కోరు చర్చి నందు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ విజేత శ్రీ దాసరి దయానంద రాజుకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బాపట్ల మండల నాయకులు మేజర్ వి యేసుపాదం గారు మరియు కరస్పాండెంట్ మేజర్ టి శేఖర్ హాజరైనారు. హైదరాబాదులో ఫిబ్రవరి రెండవ తారీఖున జరిగిన లార్జెస్ట్ ఎలక్ట్రానిక్ కీబోర్డ్ సమ్మేళనంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ టైటిల్ ను అందుకున్న దయానంద రాజు నేటి యువతకు ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. సంగీతం పట్ల ఆయనకు ఉన్నటువంటి శ్రద్ధ, కష్టపడే స్వభావం, ఆయనను గిన్నిస్ బుక్ రికార్డ్స్ స్థాయికి తీసుకొని వచ్చాయని తెలియజేశారు. 6 పదుల వయసులో ఈ టైటిల్ సాధించి నేటి యువతకు ఆదర్శం గా నిలిచారు. టైటిల్ విజేత అయిన దయానంద రాజు సాల్వేషన్ ఆర్మీ ఓల్డ్ స్టూడెంట్ అవ్వటం ఎంతో గర్వకారణమని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దాసరి ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించగా, దైవజనులు మరియు కుటుంబసభ్యులు పాల్గొని భార్యాభర్తలను దిగ్గజ పూల మాలతో సన్మానించి సన్మాన పత్రాన్ని బహుకరించారు.

# పెద్దమ్మ గుడిలో ఘోర చోరబాటు: వెండి ప్రతిమ, బంగారు ఆభరణాల దోపిడీ!



పెద్దవడుగూరు, మే 25 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలంలోని లక్ష్యంపల్లి గ్రామంలోని ప్రసిద్ధ పెద్దమ్మ తల్లి ఆలయంలో నిన్న అర్ధరాత్రి ఘోర దొంగతనం జరిగింది. ఆలయ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన గుర్తుతెలియని దుండగులు, గర్భగుడిలోని పెద్దమ్మ తల్లి వెండి ప్రతిమతో పాటు సుమారు 500 గ్రాముల బరువున్న వెండి గొడుగు, అమ్మవారికి అలంకరించిన 5 గ్రాముల బంగారు తాళిబొట్టును అపహరించుకుపోయారు.సోమవారం ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి గురుస్వామి తాళాలు పగలగొట్టి ఉండటం గమనించి, లోపలికి వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు వెలుగుచూసింది. దొంగిలించబడిన వెండి, బంగారు ఆభరణాల విలువ సుమారు లక్షా పదివేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. పూజారి గురుస్వామి ఇచ్చిన అధికారిక ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేశారు.ఈ ఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్ మరియు సీసీఎస్ సిబ్బంది సందర్శించి, నిందితులకు సంబంధించిన వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య,ఎస్సై ఆంజనేయులు , పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.

# గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ని ఘనంగా సన్మానించిన వైఎస్ఆర్ సిపి నాయకులు.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)**–వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కోడూరు వెంకటేశ్వర రెడ్డి సోమవారం డాక్టర్ గోపిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు.అనంతరం గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిని దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండలం వైఎస్ఆర్ సిపి నాయకులు,నరసరావుపేట మండల నాయకులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్





**ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** సూర్యలంక బీచ్‌ను మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం సూర్యలంక బీచ్ నందు స్వదేశ్ దర్శిని 2.0 పథకం ద్వారా సూర్యలంక బీచ్ లో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ ను మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం ద్వారా సూర్యలంక బీచ్ ప్రాంతంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా వేగవంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో సూర్యలంక బీచ్ కు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో బీచ్ కు పర్యాటకుల రావడం జరుగుతుందని పర్యాటకుల సౌకర్యార్థం చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, పర్యాటకుల భద్రత, అత్యవసర చికిత్స, పరిశుభ్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి టూరిజం అధికారి ఆనంద సత్యపాల్, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ కు అందిన 166 అర్జీలు మరియు సత్వర పరిష్కారం : జిల్లా కలెక్టర్


**ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** పి జి ఆర్ ఎస్ లో అర్జీదారులు అందజేసే సమస్యల అర్జీలు రిపీట్ కాకుండా పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగిన పి జి ఆర్ ఎస్ హాల్ నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డి ఆర్ ఓ. జి. గంగాధర్ గౌడ్ తో కలసి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జీదారుల సమస్యల కు సంబంధిత శాఖల పరిధిలోని వాటిక అక్కడికక్కడే వాటికి పరిష్కార మార్గం చూపగా మరికొన్నిటిని విచారణకు ఆదేశిస్తూ ఆయా శాఖల కు అందజేసి పరిశీలించి పరిష్కరం చూపాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో నమోదైన అర్జీలను క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులు తో మాట్లాడి పరిష్కరం చేయాలన్నారు. మండల స్థాయిలో అత్యధికంగా అర్జీలు పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి పరిష్కరం చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై వ్యక్తిగతంగా ప్రజల అభిప్రాయ సేకరణ చేపడతామన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ చేయాలని ఆదేశించారు. జనగణన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఫారం 6,7,8 పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి యం �ondon హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ఆనంతరాజు, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు,డ్వామా, మెప్మా, గృహ నిర్మాణ సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విజయలక్ష్మి, పాల్, వెంకటేశ్వర రావు, రాధమాదవి, ఆనంద సత్యపల్, మార్క్



పేడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి, జి యం.డి ఐ సి.రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఎస్ ఈ.రాజన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, డి ఎస్ ఓ.ఆర్.జమీర్ బాషా, సివిల్ సాప్ప్ డి యం.శ్రీలక్ష్మి, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, బి.సి. ఎస్ సి. సంక్షేమ శాఖల అధికారులు జయరాములు, రాజాదేబోరా, డి ఎఫ్ ఓ.రవిశంకర్, డి ఈ ఓ.శ్రీనివాస్, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందుకున్న 59 అర్జీలు, సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి

## ఆదేశించిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్, ఐపీఎస్



**ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ప్రజా **సమస్యల పరిష్కార వేదికకు** వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా, చట్ట పరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 59 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. బాధితుల అర్జీలలో ప్రధానంగా భార్యాభర్తల వివాదాలు, కుటుంబ సమస్యలు, భూ తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు తదితర సమస్యలు ఉన్నాయి. ఫిర్యాదిదారుల సమస్యలను కూలంకషంగా విన్న ఎస్పీ, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే స్పందించి వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో సంతృప్తికరమైన శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ కె శ్రీనివాసరావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డీ-మార్ట్ ఫోర్జరీ ఆరోపణలు.. కలెక్టరేట్ వద్ద ఆందోళన

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి : జి.ఎం.కె. గాంధీ)–** నరసరావుపేటలోని డీ–మార్ట్ యాజమాన్యంపై ఫోర్జరీ ఆరోపణలు రావడంతో సోమవారం కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కుల నిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యకర్తలు,మహిళా సంఘాల ప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు కలసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.డీ–మార్ట్ యాజమాన్యం ఓ యువతి విద్యా సర్టిఫికెట్లు, సంతకాలను నకిలీగా తయారు చేసి పెస్టిసైడ్ లైసెన్స్ పొందిందని ఆరోపించారు. సంబంధిత యువతికి తెలియకుండా ఆమె పేరును ఉపయోగించి అధికారిక పత్రాలు సమర్పించారని ఇది పూర్తిగా చట్టవిరుద్ధ చర్య అని ఆందోళనకారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పలు ఆధారాలను ఇప్పటికే జిల్లా అధికారులకు, పోలీసు శాఖకు అందజేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశాలు జారీ చేసినా స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.ధర్నా సందర్భంగా నిరసనకారులు "ఫోర్జరీ చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి", "బాధితురాలికి న్యాయం చేయాలి", "అధికారులు స్పందించాలి" అంటూ నినాదాలు చేశారు. కొంతసేపు కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి తమ నిరసన తెలియజేశారు.దీంతో అక్కడికి వచ్చిన ప్రజలకు,కార్యాలయ సిబ్బందికి ఇబ్బందులు తలెత్తాయి.సమాచారం అందుకున్న పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనకారులతో చర్చలు జరిపి వినతిపత్రాన్ని స్వీకరించారు. సంబంధిత అంశంపై చట్టపరమైన విచారణ కొనసాగుతోందని,




ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చినట్లు తెలిసింది. కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు చట్టాలను ఉల్లంఘిస్తూ సామాన్యుల హక్కులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే సహించబోమన్నారు. బాధిత యువతికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ ఘటన నరసరావుపేట పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజాసంఘాలు కూడా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.





# ఘనంగా జేసీ ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## పెద్దవడుగూరులో కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు

**పెద్దవడుగూరు మే 25 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తాడిపత్రి మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి 74వ పుట్టినరోజు వేడుకలను పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు కేకు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

ఈ వేడుకల్లో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పి. కేశవరెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, గంగరాజు, మాజీ జెడ్పీటీసీ చిరంజీవులు, మాజీ మండల కన్వీనర్లు బాల్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి పాల్గొని జేసీ ప్రభాకర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ నారాయణస్వామి, హరినాథ్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రసాద్, గోవిందు, నాగరాజు, నాగేష్, శేషానందా రెడ్డి, అంజి, నెట్టికల్లు, పెద్దన్న తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి కోస్టల్ బ్యాంక్ చేయూత

## సి.ఎస్.ఆర్ నిధులతో మాజీ సైనికులకు రూ.50 వేల విరాళం.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ) --దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ** సైనికులు,వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి తోడ్పాటు అందించేందుకు కోస్టల్ బ్యాంక్ ముందుకొచ్చింది. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి.ఎస్. ఆర్.నిధుల ద్వారా రూ.50 వేల చెక్కును బ్యాంక్ ప్రతినిధులు సోమవారం పల్నాడు ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహకు అందజేశారు.

కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశ భద్రత కోసం జీవితాలను అంకితం చేసిన మాజీ సైనికుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అలాంటి వీర జవాన్ల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం ప్రతి సంస్థ సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు.మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ సమాజ సేవలో ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. కోస్టల్ బ్యాంక్ అందించిన విరాళం మాజీ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారులు,బ్యాంక్ సిబ్బంది,మాజీ సైనికుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీనీ దళిత ద్రోహి పార్టీ అనడం విడ్డురంగా ఉంది

## మీడియా సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా యస్సి సేల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్



**క్రైం కౌంటర్ కారంపూడి** పట్టణం లోని స్థానిక మంత్రాలమ్మ గుడి నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా యస్సి సేల్ అధ్యక్షులు కొమ్ము చంద్ర శేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ పార్టీనీ దళిత ద్రోహి పార్టీ అనడం విడ్డురంగా ఉందన్నారు. మా నాయకుడు జగన్ మోహనరెడ్డి నా యస్సి, నా యస్టి అన్నారే గాని ఏనాడూ దళితులపట్ల చులకనగా మాట్లాడలేదని, కానీ మీ నాయకుడు చంద్రబాబు ఎవరైనా దళితులలో పుట్టాలని కోరుకొంటారా అన్నారని, మరి యొక నాయకుడు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మీకెందుకరా రాజకీయాలు అని యస్సి ల పట్ల చులకనగా మాట్లాడరని, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ యస్సి ల ఓట్లు మా పార్టీకి అవసరం లేదని అన్నారని దీనిని బట్టి ఎవరు దళిత ద్రోహులో అర్ధమవుతుందని అన్నారు. ఇక మాచర్ల నియోజకవర్గం విషయానికి వస్తే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి దళితుల విషయంలో ఎంతో చేసారని 70 ఏళ్ళ మాచర్ల పురపాలక సంఘానికి ఒక దళితుణ్ణి చైర్మన్ గా చేసారని, అలాగే నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా దళితుణ్ణి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా చేసిన ఘనత అయనకే దక్కుతుందన్నారు. ఇక నియోజకవర్గ అభివృద్ధి గురించి చాలా మాట్లాడారు ప్రతి గ్రామంలో వున్నా సచివాలయాలు, పాఠశాలలు, హాస్పిటల్స్, రైతు భరోసా కేంద్రాలను చూస్తే అర్ధం అవుతుందని, రహదారుల విషయంలో రామకృష్ణారెడ్డి హయాంలో జరిగితే మీరు చేసినట్లు చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ రెండేళ్ల పాలనలో మీరు ఒక్క కొత్త పెన్షన్ అయినా మంజూరు చేసారా, మహిళలకు ఇస్తామన్నా 15000 ఏమైనయని, నిరుద్యోగులకు ఇస్తామన్నా 3000 ఏమైనాయి అని, ఇకనైనా బుద్ధి మార్చుకొని ప్రజలకు ఇస్తామన్నా హామీలు నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో కారంపూడి మండల యస్సి సెల్ అధ్యక్షులు దారివేముల కిరణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కందుకూరి సాగర్, మండల బూత్ కమిటీ ఉపాధ్యక్షులు లంక. నాగేశ్వరావు, కారంపూడి పట్టణ యస్ సి సెల్ అధ్యక్షులు నందిగం ఇస్సాక్, మిద్దెపోగు పున్నయ్య, మిద్దెపోగు ప్రవీణ్, కటికల కుమార్, పాలేపోగు జోసెఫ్, పాలేపోగు దాసు, ఎరువ కాశయ్య, పల్లపాటి శాంసను, మిద్దెపోగు రాజేష్, కడియం వెంకటరావు, కడియం ఎలీషా, మురికిపూడి నాగ మోషే, బంకా కాంతారావు, బంకా భూషణం, గుడిపాటి మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ సిబ్బందిలో మానసిక దృఢత్వం పెంపొందించేందుకు హార్ట్ ఫుల్‌నెస్ మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)**–పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోపోలీస్ అధికారులు మరియు సిబ్బందిలో మానసిక ప్రశాంతత,ఒత్తిడి నియంత్రణ,సేవా సామర్థ్యాల పెంపు లక్ష్యంగా నిర్వహించిన మూడు రోజుల "హార్ట్ ఫుల్‌నెస్ మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం" సోమవారం ప్రారంభమైంది.

జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని సబ్ డివిజన్ లోని డీఎస్పీ లు పర్యవేక్షించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖలో విధి నిర్వహణ సమయంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడులు,సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. మూడు రోజుల శిక్షణలో హార్ట్ ఫుల్‌నెస్ ఇన్స్టిట్యూట్ నిపుణులు పోలీస్ సిబ్బందికి ధ్యానం, యోగా,మానసిక నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు.

ముఖ్యంగా విధి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించే పద్ధతులు,భావోద్వేగ నియంత్రణ,మానసిక ప్రశాంతత సాధన, ప్రజలకు మెరుగైన సేవలందించే విధానాలు,ధ్యానం ద్వారా వ్యక్తిత్వ వికాసం వంటి ప్రత్యేక అంశాలపై శిక్షణ అందించనున్నారు.దీనిలో ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించి మానసిక స్థిరత్వం కోసం ప్రతిరోజూ ధ్యానం యొక్క ఆవశ్యకతను సూచించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట,సత్తెనపల్లి,గురజాల సబ్ డివిజన్ సిబ్బందితో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ ఏ.ఆర్. సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ మండలం లో జల సంచయ్ కింద పంట పొలాలలో నీటి ఇంకుడు గుంతలు నిర్మించాలి మరియు ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలు వేగంగా నిర్మించాలి : జిల్లా కలెక్టర్



**ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** జల సంచయ్ కింద పంట పొలాలలో నీటి ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుపై మండల స్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం ద్వారా సమీక్షించారు. ప్రతి మండలంలో పంట నీటి ఇంకుడు గుంతలు నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలానికి ఒక నెలలో కనీసం 50 చొప్పున లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. 34,460 ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది అన్నారు. లక్ష్యాలు చేరుకునే దిశగా అధికారులు అడుగులు ముందుకు వేయాలన్నారు. వీటిని అధికంగా నిర్మించడం ద్వారా భవిష్యత్తులో నీటి ఎద్దడిని అరికట్టవచ్చన్నారు. వేసవిలో ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. నిరుపేదలకు ఉపాధి కల్పిస్తూ అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలన్నారు. ప్రతి వారం పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫీడర్ ఛానల్ పునరుద్ధరణ, మరమ్మతు పనులపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలన్నారు. ఫీడర్ ఛానల్ నిర్మాణాలతో దిగువ భూములకు నీరందించే ప్రక్రియ ప్రణాళికతో చేపట్టాలన్నారు. మార్టూరు, నిజాంపట్నం, నగరం మండలాలలో ఉపాధి పనుల జాప్యంపై ఆరా తీశారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పనులు వేగంగా సాగడం లేదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున గేదెల వసతి షెడ్ నిర్మించాలన్నారు. గృహ నిర్మాణాలు లక్షం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలు వేగంగా నిర్మించేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని జోడించి లబ్ధిదారులకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. ఒక దశ నుంచి మరొక దశకు గృహ నిర్మాణాలు సాగే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. చీరాల, యద్దనపూడి మండలాలలో పనితీరు సరిగా లేకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. యద్దనపూడి ఎంపీడీవో పనిచేయక పోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. అధికారులు సమర్థంగా పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల నుంచి ఎంపీడీవోలు, ఈఈ, డిఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మహానాడుకు ప్రత్యక్ష ప్రసారం లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అధ్యక్షతలో పాల్గొన్న 10 క్లస్టర్ ఇన్చార్జ్ లు : ప్రత్యక్ష ప్రసారం



**ది 25 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఆన్‌లైన్ మహానాడుకు బాపట్ల నియోజకవర్గంలో భారీ ఏర్పాట్లు ప్రతి క్లస్టర్‌లోనూ భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం నందు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అధ్యక్షతన నిర్వహించారు.

– ఇంధన పొదుపులో భాగంగా అధిష్టానం ఆన్లైన్ నిర్ణయం – కార్యకర్తల్లో నిరుత్సాహం లేకుండా పండుగలా నిర్వహిస్తాం..

– హాజరయ్యే టిడిపి శ్రేణులందరికీ గత మహానాడును తలపించేలా అంతే ఘనంగా ప్రత్యేక వంటకాలతో విందు భోజనాలు సహా పలు ఏర్పాట్లు.

– ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గార్ల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమలవుతున్న "నా దేశం – నా బాధ్యత" ఇంధన పొదుపు సంస్కరణల్లో భాగంగా ఈ ఏడాది మే 27, 28 తేదీల్లో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, ఆన్‌లైన్ లో జరిగినప్పటికీ కార్యకర్తల్లో ఎక్కడా నిరుత్సాహం కలగకుండా, గత మహానాడుల కంటే మిన్నగా బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీనిని విజయవంతం చేయడానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పక్కా ప్రణాళికలతో నడుం బిగించారు. మహానాడు నిర్వహణ మరియు నియోజకవర్గ శ్రేణుల భాగస్వామ్యంపై బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ప్రతి క్లస్టర్‌లోనూ భారీ స్క్రీన్లు – పండగ వాతావరణం:

ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. "తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రతి ఏటా జరిగే మహానాడు అంటే ఒక పెద్ద పండగని, ఆ పండగ ఆనందం కార్యకర్తలకు ఏమాత్రం దూరం కాకూడదని" స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రసారమయ్యే మహానాడు డిజిటల్ కార్యక్రమాలను నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పరిధిలోనూ భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.


కార్యకర్తలకు అతిథి మర్యాదలు – భోజన వసతులు:

ఆన్‌లైన్ మహానాడు లైవ్ టెలికాస్ట్ కేంద్రాలకు తరలివచ్చే పార్టీ శ్రేణులకు, అభిమానులకు గతంలో తిరుపతి, రాజమండ్రి, కడప మహానాడులను తలపించే విధంగానే ప్రత్యేకమైన వంటకాలతో కూడిన ఆత్మీయ భోజన సదుపాయాలు మరియు చల్లని మజ్జిగతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. ప్రస్తుత వేసవి తీవ్రత మరియు ఎండ తాపాన్ని దృష్టిలో ఉంచుకుని లైవ్ కేంద్రాల వద్ద చల్లని మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, షేడ్స్ , మరియు కూలర్ల ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు పక్కాగా తీసుకోవాలని స్పష్టం చేశారు.

క్రమశిక్షణతో విజయవంతం చేయాలి:

దేశ ప్రయోజనాల కోసం అధిష్టానం తీసుకున్న ఇంధన పొదుపు నిర్ణయాన్ని మనసారా స్వాగతిస్తూనే, డిజిటల్ విప్లవాన్ని వాడుకుంటూ బాపట్ల నియోజకవర్గం నుంచి క్యాడర్ అంతా ఈ రెండు రోజులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మహానాడులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ల వారీగా బాధ్యతలను పంచుకుని ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని కోరారు.

# కార్మికులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి.- ఎమ్మెల్యే అరవింద బాబు.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి : జి.ఎం.కె. గాంధీ)**–పల్నాడు జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట మల్లమ్మ సెంటర్లో భవన నిర్మాణ కార్మికుల నమోదు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రారంభించి మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రతి అర్హుడైన కార్మికుడు ఈ––శ్రమ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని కార్మికులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.కార్మికులకు భద్రత,బీమా,వైద్య సేవలు,పిల్లల విద్య వంటి అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు కూడా ఈ సేవలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.శిబిరంలో భవన నిర్మాణ కార్మికులకు ఈ––శ్రమ కార్డుల ప్రాధాన్యం, ప్రమాద బీమా,పెన్షన్, విద్యా సహాయం, ప్రసూతి ప్రయోజనాలు, వైద్య సదుపాయాలు తదితర సంక్షేమ పథకాలపై అధికారులు వివరించారు. కార్యక్రమానికి వచ్చిన కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు ప్రక్రియను చేపట్టారు.కార్మిక శాఖ అధికారి షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రతి కార్మికుడు తమ ఆధార్,బ్యాంక్ ఖాతా వివరాలతో నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాలను పొందాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు నిర్వహించి కార్మికులకు సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్మిక సంఘాల నాయకులు, అధికారులు,పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం సంపుటి : 02 సంచిక : 174 మంగళవారం 26- 05 - 2026 పేజీలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## రైతులకు న్యాయం జరిగే వరకు అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా! వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పామూరు రోడ్ లోని 27వ నెంబర్ వేలం కేంద్రమును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండించిన రైతుకు సరైన ధర రాక పంట అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులంతా ఉరి వేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. కందుకూరు ప్రాంతంలోని వేలం కేంద్రాల్లో బయ్యర్స్ అందరూ సిండికేట్ అయ్యి రైతులకు అన్యాయం చేస్తున్నారు .దీనిని గురించి బోర్డు అధికారులను అడిగితే వారు సరైన సమాధానం చెప్పకుండా చేతులు దులుపుకుంటున్నారు. పెరిగిన ధరలు పెట్టుబడి ఖర్చులు కూలీలు బ్యార్న్ రెంటలు, ట్రాన్స్పోర్ట్ ఖర్చుల వలన రైతులకు తడిసి మోపిడవుతుంది. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కందుకూరు ప్రాంతంలోని రైతులందరూ పార్టీల కతీతంగా ఏకంగా గిట్టుబాటు ధర కోసం మీతో కలిసి వస్తాం అంటూ రైతు కూలీలు నష్టపోకూడదనేది మా ఉద్దేశం అని ముక్త కంఠంతో చెబుతున్నారు అని అన్నారు. రైతుకు న్యాయం జరిగే వరకూ అవసరమైతే రైతుల పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని అని అన్నారు. గత ప్రభుత్వం జగనన్న హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా ప్రతి పంటను కొనుగోలు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించారని,తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని రైతు సహకార సంఘాల ద్వారా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోపొగాకు మొక్క నాటిన కాడ నుండి వేలంకు వచ్చేవరకు ఖర్చులు పెరిగిపోయాయని మొక్కలు నాటడం, పొగాకు కొట్టుడు కూలీలు , బ్యారన్ రెంటులు, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు తడిసి మోపుడు అవుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలం పాటలో జోక్యం చేసుకొని రైతుకు మద్దతు ధర ప్రకటించాలి.

మార్క్ పెడ్ (రైతు సహకార సంఘాలు) ద్వారా గిట్టుబాటు ధరలకు పొగాకు పంట కొనాలి.

మా వైసీపీ ప్రభుత్వం మాదిరిగా రైతు స్థిర నిధి ఏర్పాటు చేయాలి. రైతు సహకార సంఘాల ద్వారా పంటలను కొనాలి పొగాకు రైతు నిల్వ చేసుకునేందుకు గిడ్డంగులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఈక్రాప్ నమోదు ద్వారా పంట నష్టం జరిగినప్పుడు వెంటనే నష్టపరిహారం రైతుల ఖాతాల్లోనే జమ అయ్యేవిధంగా చెల్లించడం జరిగింది. ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఈ క్రాపింగ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. కొంతమంది రైతులు సరైన ధర రావటం లేదని పొగాకు బేళ్ళను తగలబెట్టడానికి ప్రయత్నించగా పోలీసులు రైతుల మధ్య తోపులాట జరిగినది బోర్డు దగ్గర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినవి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పండిత్ కామరాజు, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమూల లక్ష్మి నరసింహ, లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి లింగసముద్రం ఎంపీపీ పెన్నా. కృష్ణయ్య, జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా, జిల్లా వర్కింగ్ సెక్రెటరీ పాశం కొండయ్య,రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా మున్సిపల్ వింగ్ సెక్రెటరీ నగల్ల నారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, ఐ టీవింగు పాలవెల్లి అమర్నాథరెడ్డి, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులు కాపులూరి మధుసూదన్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఉప్పుటూరి నాగేశ్వరరావు, రైతు సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి బద్దిపూడి జయరావు, రైతువింగు నాయకులు చింతం వెంకారెడ్డి, కట్టా.హనుమంతరావు, గుడ్లూరు ఉపాధ్యక్షులు కాట్రగడ్డ వెంకట్రావు, లింగసముద్రం నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు కొత్త మహేష్ షేక్ దస్తగిరి,గొర్ల రమేష్,ఈర్ల. వెంకటేశ్వర్లు గ్రీవెన్స్ అధ్యక్షులు ఎరమాల.నాగభూషణం, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని. గోపి, పత్తిపాటి శ్రీనివాసులు, గోకరాజు సుబ్బారావు, అన్నా బత్తిని మాల్యాద్రి, కొండూరు.నర్సారెడ్డి నియోజకవర్గ మహిళానేతలు తన్నీరు.ధరణి,లక్ష్మి, ఆదాంభీ తదితరులు పాల్గొన్నారు. నెంబర్ ఆక్షన్ నిర్వహణ అధికారికు వినత పత్రంను అందజేశారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్**,ఎస్ టి సి కి నిధులు కేటాయించి, మార్కెట్ లో పోటీతత్వాన్ని పెంచి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పొగాకు రైతులను ఆదుకోవాలని కందుకూరు లోని పామూరు రోడ్ లో గల 27 వ పొగాకు వేలం కేంద్రం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారంపొగాకు రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాదాల రమణయ్య, కే వీరారెడ్డి మాట్లాడారు, పొగాకు రైతుల ఆందోళనకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పా రమేష్, ఏఐటీయుసీ జిల్లా నాయకులు బూసి.సురేష్, రైతు నాయకులు నేతి మహేశ్వర రావు మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ విదేశీ మారకద్రవ్యాలు, ఎక్సైజ్ సుంకాల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి విపరీతంగా ఆదాయాలు వస్తున్నాయని పేర్కొన్నారు. పొగాకు కంపెనీలు వేల కోట్ల రూపాయలు లాభాలను అర్జిస్తున్నారని చెప్పారు. కానీ పొగాకు రైతులు మాత్రం నష్టాల్లో ఉ న్నారని ఆందోళన వ్యక్తం చేశారు .వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సంవత్సరం 28 వేలతో పొగాకు వేలం ప్రారంభించి, రోజురోజుకు ధరలు పతనవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పొగాకు బోర్డు కు తెచ్చిన బెళ్ళలో 50 నుండి 70 శాతం వరకు నోబిడ్స్ పెట్టి తిరస్కరించడం ద్వారా రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పొగాకు రైతుల సమాఖ్య, ఎస్ టి సి ద్వారా 500 కోట్లు నిధులు కేటాయించి, పోగాకు కొనుగోళ్లు మొదలు పెట్టాలని కోరారు. నో బిడ్స్ లేకుండా పూర్తిగా పొగాకు కొనుగోళ్లు చేయాలని, క్వింటాల్ కి




30 వేలుకి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా కానట్లయితే ఈపాటికే గత రెండేళ్లుగా పొగాకు రైతులకు ఖర్చులు పెరిగి, నష్టాలు వచ్చి, రైతులను ఆదుకునే వాళ్ళు లేక, రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితికి వెళ్లకుండా రైతులను ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, వలేటివారిపాలెం,లింగసముద్రం మండల రైతులు తోకల సుబ్బారావు, వరికూటి సంజీవరెడ్డి, తాటికొండ.రమణయ్య,ఉట్లపల్లి వెంకటేశ్వర్లు, అనుమోలు రత్తయ్య, మాదాల మాధవ, మామిళ్ళపల్లి మహేష్, నాయుడు, వలేటి సుధాకర్, బోరెడ్డి రమణయ్య, మహేంద్ర, చెన్నకేశవులు, దువ్వూరి జాన్, ఆనంద్, సుభాను తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదంగా మహిళ మృతి

**క్రైం కౌంటర్ న్యూస్,మే 25**మండలంలోని పనుకువలస గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్ శిర్లి సరస్వతి (50) తన స్వగృహంలో సోమవారం అనుమానాస్పదంగా మృతిచెందారు. ఆమె మృతి సంగతి తెలుసుకున్న పెద్ద కుమార్తె గౌరీశ్వరి ఫిర్యాదు మేరకు ఎస్ఐ డోల వెంకన్న ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మృతి చెందిన సరస్వతి నివాస గృహంలోనే దుగ్గి గ్రామానికి చెందిన వెంకటరమణ ఉండడంతో ఆయనను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు.



## స్లాబుకు మరమ్మత్తులను చేపట్టారా సార్!

**ఒంగోలు క్రైంకౌంటర్ ప్రతినిధి,** ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయ స్లాబు పెచ్చులు ఊడి ఇనుపచువ్వలు బయటపడి దర్శనం ఇస్తున్నాయి. కార్యాలయ సిబ్బంది దినదిన గండం నూరేళ్లయిస్ లాగా బిక్కుమంటూ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని విధులను నిర్వహిస్తున్నామనీ వాపోతున్నారు. ప్రతినిత్యం కార్యాలయశిలో పలు సమస్యల కొరకు సిబ్బంది రాకపోకలనుచేస్తుంటారు.. ఇంత నిత్యం రద్దీగా ఉ ండే కార్యాలయ స్లాబుకు మరమ్మత్తులను చేపట్టాలని ఆలోచన అధికారులకు రాకపోవడము శోచనీయం .ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు చింతించినా ప్రయోజనం ఉండదు. ఆస్తి ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయ స్లాబుకు మరమ్మత్తులను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి ను కలిసిన టిడిపి పరిశీలికురాలు శ్రావణి రెడ్డి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,** కందుకూరునియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలిగా మట్టం శ్రావణిరెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈమె ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావును, శ్రావణి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు.ఆయన ఆమెను సత్కరించారు.

## తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి

**క్రైం కౌంటర్ న్యూస్,మే 25:**పిల్లల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా న్యాయాధికారి ఎం.బబిత సూచించారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాలతో సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇంటర్నేషనల్ మిస్సింగ్ చిల్డ్రన్ డే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బబిత మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉ ంచాలన్నారు. పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వుండడం వల్ల రోజుకు సగటున తొమ్మిది మంది పిల్లలు తప్పిపోతుండడం ఆందోళన కలిగించే విషయమన్నారు. పిల్లలు తప్పిపోయిన 24 గంటల్లో కేసు నమోదు చేయాలన్నారు. పీఎల్ఏపీయుస్ చైర్మన్ దుర్గయ్య మాట్లాడుతూ, ఎన్‌సీబీ రికార్డుల ప్రకారం ప్రతి రోజూ పుట్టిన శిశువుల్లో ఏడు శాతం తప్పిపోవడం బాధాకరమన్నారు. పిల్లల దత్తత, హక్కులు, విద్యా అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, విద్యా హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విజయనగరం ఇన్‌చార్జి డీఎస్పీ రాఘవులు, ఏపీపీ గేదెల సత్యం, ఎంఈఓ ఆనందమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# మంతలపు పద్మ ,ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు కొనకనమిట్ల మండలానికి చెందిన మంతలపు శ్రీనివాసరెడ్డి(జజఖ=) సతీమణి మంతలపు పద్మ , ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , పద్మ ,ని పరామర్శించడం జరిగింది...

# బోయ కులమును ఎస్టి జాబితాలో చేర్చాలని వినతి



**పామూరు, మే 25, క్రైం కౌంటర్** డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్ పర్సన్ రంజన్ సోమవారం పామూరు ఎంపీడీవో కార్యాలయం నందు సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వాల్మీకి బోయ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తరపున బోయ కులమును ఎస్టి జాబితాలో చేర్చాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది .ఆంధ్ర ప్రదేశ్ లో కొన్ని జిల్లాలలో బోయలు ఎస్టీలుగా కొన్ని జిల్లాలలో బీసీలుగా జీవనం కొనసాగిస్తున్నారు అయితే ఈ బీసీలుగా ఉన్న బోయలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణచివేతకు గురి అవుతున్నారు వారిని ఎస్టీ జాబితా లొ చేర్చు టకు సత్య పాల్ గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి నివేదిక తెప్పించుకొని రాష్ట్ర ప్రభుత్వమ్ ఏకగ్రీవంగా అసెంబ్లీలో తీర్మానం చేసి తీర్మానం కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కానీ ఆ ప్రక్రియ నత్తనడగా నడుస్తుంది మీరు మా యందు దయ ఉంచి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన బోయలను మాకు తోడ్పడాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సూర్తినేని వెంకట ప్రసాద్, బొమ్మన శ్రీనివాసులు ,తోదెడ్డి వెంకటేశ్వరరావు ,మండ్ల రమణయ్య, గద్దిరాల నరసింహులు ,శీలం గురునాథం, మీనిగ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**మార్కాపురం: బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ వీణ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా ప్రభుత్వం మరియు న్యాయస్థానాల మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ముస్లిం పెద్దలకు సీఐ సూచించారు. అలాగే

ముస్లిం పెద్దలు తమ వంతుగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నిషేధిత జంతువుల వధకు దూరంగా ఉండాలని, పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

సామాజిక సామరస్యాన్ని కాపాడుతూ.. ఎలాంటి అపోహలు, వివాదాలకు తావులేకుండా అందరూ సహకరించాలని ఆయన ముస్లిం పెద్దలను కోరారు. ఇందుకు ముస్లిం పెద్దలు పూర్తిగా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ విశ్వనాథ రెడ్డి ముస్లిం మత పెద్దలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు-ఎం ఎల్ ఏ ఇంటూరి

**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** కందుకూరునియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా, వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె దగ్గర సుమారు 100 ఎకరాలలో ఏర్పాటు కాబోతున్న ఎమ్మెస్ ఎం ఈ పార్కుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించగా సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, వలేటివారిపాలెం మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వేడుకలో పాలుపంచుకున్నారు.

తొలి విడతగా 20 ఎకరాల్లో 9 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుమాట్లాడుతూ రాష్ట్ర ఆదాయాన్ని పెంచడమే కాకుండా, యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు ఇప్పటికే ఏర్పాటు కాగా, కొత్తగా ఎమ్మెస్ ఎం ఈ పార్కు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన సొంత మండలానికి త్వరలో అనేక పరిశ్రమలు రాబోతున్నాయన్న సంతోషం కంటేవేల మందికి ఉపాధి దొరుకుతుందన్న ఆనందమే ఎక్కువగా ఉందన్నారు.

వలేటివారిపాలెం చుట్టుపక్కల గ్రామాల నుంచి వలసలు ఎక్కువగా ఉంటాయని, పరిశ్రమలు వస్తే వారందరికీ ఇక్కడే ఉపాధి దొరుకుతుందనిఅన్నారు. నియోజవర్గానికి చెందిన వారు ఎవరైనా, ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తే, వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. రాబోయే రోజుల్లో అయ్యవారిపల్లె ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయమన్నారు. నీటి వసతి కోసం రాళ్లపాడు రిజర్వాయర్, పక్కనే జాతీయ రహదారి ఉండటం కలిసి వచ్చే అంశాలుగా పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గానికి ఇంత మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి అనేక ప్రతిపాదనలతో



వారిద్దరి దగ్గరికి ఎన్నోసార్లు వెళ్లి వివరించడం జరిగిందన్నారు. వారి సహకారం వలనే పార్కుకు శంకుస్థాపన చేయగలిగామన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయాలనుకునే వారికి ఈ ఎమ్మెస్ ఎం ఈ పార్క్ చక్కని అవకాశమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 35 పైగా ఇలాంటి పార్కులకు ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపన చేశారన్నారు. ఈ పార్కు ద్వారా వచ్చే అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డిఈ స్వర్ణలత, ఎంపీడీవో శంకర్రావు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కంద్రా మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంచాల మల్లికార్జున పార్టీ నాయకులు రాజా, కోడలి భాస్కర్ ఎల్లంపల్లి భరత్ ఆవుల నరేష్ కామినేని రఘు, చెరువుపల్లి మాల్యాద్రి కామినేని అశోక్, కామినేని వీరయ్య, ప్రగడ శీను, కాకుమాని హర్ష, మార్తాల సుబ్బారెడ్డి, చొప్పర బ్రహ్మయ్య, మానికొండ కొండయ్య, వలేటి మధు, పసుపులేటి సుధాకర్, కర్ణ కృష్ణారెడ్డి, ప్రగడ మోహన్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసును విచారించకుండా.,. జగన్ పై విమర్శలా

## కూటమి నేతల గొడ్డలి వేటు విమర్శలపై, వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కౌంటర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....**వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారించే అధికారం కూటమి సర్కార్కు ఉన్న ఆ పని చేయకుండా కేవలం జగన్ పై గోడ్డలివేటు అన్న విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ఆ కేసును విచారించే అధికారం కూటమి సర్కార్కు ఉన్న కేవలం జగన్ను విమర్శించి ఇరకాటంలో నెట్టాలన్న ఉద్దేశంతోనే కేసు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేసు విచారణ పూర్తయితే జగన్ పై వస్తున్న ఆరోపణలు నిజం లేదని తేలిపోతుందని అందుకే కూటమి సర్కా ఈ తరహా ధోరణిని అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. గొడ్డలి వేటు అన్న విమర్శలు మాని కూటమి సర్కార్కు దమ్ముంటే కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎంతో విజ్ఞులని ఈ విమర్శలు పట్టించుకోరని కూటమినేతలకు సూచించారు. ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు అందించకుండా వాటి నుంచి తప్పించుకునేందుకు జగన్ పై విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ తరహా విమర్శలను వైసిపి నేతలంతా ఐక్యంగా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం జగన్ కోసం కష్టపడి పనిచేస్తున్న నేతల పత్రికా ప్రకటనలను కూడా పార్టీలోనే కొందరు మహానుభావులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారు కూడా ఈ రకమైన ధోరణి మార్చుకొని పార్టీ కోసం అందర్నీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.....

# వైసీపీ నాయకులకు తీసిపోని కూటమి నాయకులు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 25:**జిల్లాలో ఏపీ ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో 1,233 నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలు ఉన్నాయి. 6.86 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 23 లక్షల మంది పేదలకు ఒక్కొక్కరికి ఐదు కిలోలు చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నారు. ప్రతి నెల దాదాపు 11 వేల మెట్రిక్ టన్నులు బియ్యం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. రేషన్ బియ్యం రూపంలో సుమారుగా నెలకు రూ.50.60 కోట్లు చొప్పున ఏడాదికి రూ.607 కోట్లు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. ఆకలితో అలమటించే నిరుపేదలకు 'ఆహార భద్రత' కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ఏటా రూ.వేల కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తూ ఉచిత, రాయితీ బియ్యం సరఫరా చేస్తున్నారు. పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కులకు కాసుల పంట పండిస్తోంది. నాడు వైసీపీ పాలకుల అండతో అక్రమార్కులు పెట్రేగిపోయారు. తామేమి తక్కువ కాదన్నట్లు కూటమి ప్రభుత్వంలోనూ బియ్యం అక్రమార్కులు ఇష్టారాజ్యంగా సరిహద్దులు దాటిస్తున్నారు. అయితే.. ప్రభుత్వాలతో పాటు ప్రజా ప్రతినిధులు మారారే తప్ప పలు నియోజకవర్గాల్లో అప్పుడు ఇప్పుడు బియ్యం డాన్లతో హవా సాగిపోతోంది. దొరికితే దొంగలు.. లేదంటే దొరల్లా మాఫియా చెలరేగిపోతుంటే, నామ మాత్రపు కేసులతో అధికారులు సరిపుచ్చుకుంటున్నారు. కంటికి కనిపించని మహా కుంభకోణం ఇది. కర్ణాటక నుంచి మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు, అక్కడి నుంచి వివిధ మద్యం తయారి పరిశ్రమలకు పేదల బియ్యం సరఫరా అవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

నాడూ.. నేడూ వారిదే ఇష్టారాజ్యం

కర్నూలు కేంద్రంగా వైసీపీ హయాంలో చక్రం తిప్పిన బియ్యం డాన్ ఇప్పుడు కూడా హవా సాగిస్తున్నారు. బుధవారపేట, ఓల్డ్ టౌన్‌లో ఉంటున్న మరో ఇద్దరు బియ్యం అక్రమ రవాణాలో ఆరితేరిపోయారు. రేషన్ డీలర్లు, ఇంటింటి నుంచి బియ్యం సేకరించే దళారుల ద్వారా రేషన్ బియ్యం సేకరించి తుంగభద్ర నది దాటిస్తున్నారు. అక్కడి నుంచి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చేరుస్తున్నారు. కర్నూలు, పాణ్యం, కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాల్లో ఆ డాన్‌దే హవా. కొందరు అధికారులు, కూటమి ముఖ్యనాయకులు కొందరు ఆ డాన్‌కు రెడ్ కార్పెట్ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి నెల నాలుగు నియోజకవర్గాల నుంచి 75–100 లారీలు బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. పత్తికొండ మండలం హోసూరు కేంద్రంగా లేడీడాన్ ఒకరు బియ్యం అక్రమ రవాణాలో దూసుకుపోతున్నారు. వైసీపీ హయాంలోనూ, ఇప్పుడూ ఆ లేడీ



డాన్‌దే హవా. డీలర్లు, ప్రత్యేకంగా నియమించుకున్న దళారుల ద్వారా సేకరించిన బియ్యం నెలనెల 10–15 లారీలు హోసూరు, మొలగవెల్లి, ఆలూరు, హోలహర్వి మీదుగా కర్ణాటక రాష్ట్రం బళ్లారికి తరలిస్తున్నారు. కూటమి నాయకులు అండతో లేడీడాన్ పెట్రేగిపోతుందనే ఆరోపణలు ఉన్నాయి.

ఆదోని కేంద్రంగా కూటమి నేతల అండతో బియ్యం మాఫియా సాగిస్తున్న బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు..? నాడు వైసీపీ హయాంలో చిన్నబాస్ కనుసన్నల్లో జరిగితే.. ఇప్పుడు ఆ స్థాయి నాయకుడి ఆధ్వర్యంలోనే పేదల బియ్యం సరిహద్దులు దాటిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. డీలర్లు, దళారుల నుంచి కిలో రూ.15–16లకు సేకరించి రహస్యంగా కర్ణాటకలోని శిరుగుప్ప పట్టణానికి తరలిస్తున్నారు. అక్కడ రీసైక్లింగ్ చేసి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మిగనూరు కేంద్రంగా ఇద్దరు ముగ్గురు బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన ఓ మాజీ కౌన్సిలర్ సమీప బంధువు పేదల బియ్యం అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువుతున్నాయి.

నేడు జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం

కలెక్టర్ ఎ.సిరి అధ్యక్షతన మంగళవారం ఏపీ సివిల్ సప్లయీస్ జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. బియ్యం అక్రమ రవాణా అరికట్టే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటారా..? పేదలకు ఇంటికి ఉచిత బియ్యం చేరేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు..? ఈ ప్రశ్నలకు జవాబు కోసం వేచిచూడాల్సిందే.

# ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ .

పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ
ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలి.
అదృశ్య కేసుల ఛేదనలో సాంకేతికత వినియోగం విధానాలు అనుసరించాలి.జిల్లా ఎస్పీ
మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలి.
ఎన్ఫోర్స్మెంట్‌ను పెంచి చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలి.
రోడ్డు ప్రమాదాల నివారణకు ఇంకా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
బక్రీద్ పండుగకు అన్ని ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ .







క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...పెండింగ్ లో ఉన్న గ్రేవ్ ఑ నాన్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ , ఆదేశించారు. ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో సోమవారం జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రేవ్ ఑ నాన్, దొంగతనం, స్నాచింగ్, మిస్సింగ్, ,రోడ్డు ఆక్సిడెంట్ కేసులపై మరియు ఇతర అంశాలపై సమీక్షించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ , పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, అరెస్టులు, దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, కేసుల ఛేదన, పరిష్కారం, నేర నియంత్రణకు సంబంధించిన పలు సూచనలు చేశారు.

యూఐ కేసులు తగ్గించి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసులో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరణపై దృష్టి పెట్టి, కన్విక్షన్ రేటును పెంచాలన్నారు.

ప్రాపర్టీ, చైన్ స్నాచింగ్, దేవాలయ నేరాల జరిగినప్పుడు వెంటనే దర్యాప్తు మొదలు పెట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. చెడు మరియు నేర చరిత్ర గల వ్యక్తులపై ప్రత్యేక నిఘా మరియు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

మిస్సింగ్ కేసులలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి బాధితులను త్వరగా గుర్తించే చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరస్తుల ట్రాకింగ్, దొంగిలించబడిన వాహనాలను ఆధునిక సాంకేతిక వ్యవస్థ ను ఇంకా ఉపయోగించాలన్నారు. దర్యాప్తులో పారదర్శకత కోసం ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు.

జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని,

ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు.

రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా కుంభాకార దర్పణాలు, ఇంకా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్సిడెంట్ కు సంబంధించిన రిపోర్ట్స్ ను నిర్ణిత కాలవ్యవధిలో గౌరవ కోర్ట్ కు పంపించాలి.

స్మార్ట్ పోలీసింగ్ సాంకేతికత అప్లికేషన్లో భాగంగా సెంట్రల్ క్రైమ్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ , సీసీటీవీ నిఘా, డ్రోన్ సర్వైలెన్స్ మరియు ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను సమర్ధవంతంగా వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలు అందించవచ్చని తెలిపారు.

మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే గుర్తించి వాటిని క్లీన్ చేయించాలని, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, సంబంధిత నేరాలను నియంత్రించాలి.

డ్రోన్ సర్వైలెన్స్ విస్తృతంగా నిర్వహించాలి. ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలి.

బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి బాలమురళి కృష్ణ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఇన్స్పెక్టర్ భీమా నాయక్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ జగదీష్, సీఐలు,ఎస్సైలు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.లి

పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ

ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలి. ఎండింగ్ లో ఉన్న గ్రేవ్ ఑ నాన్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ , ఆదేశించారు. ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో సోమవారం జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రేవ్ ఑ నాన్, దొంగతనం, స్నాచింగ్, మిస్సింగ్, రోడ్డు ఆక్సిడెంట్ కేసులపై మరియు ఇతర అంశాలపై సమీక్షించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ , పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, అరెస్టులు, దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, కేసుల ఛేదన, పరిష్కారం, నేర నియంత్రణకు సంబంధించిన పలు సూచనలు చేశారు.

యూఐ కేసులు తగ్గించి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసులో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరణపై దృష్టి పెట్టి, కన్విక్షన్ రేటును పెంచాలన్నారు.

ప్రాపర్టీ, చైన్ స్నాచింగ్, దేవాలయ నేరాల జరిగినప్పుడు వెంటనే దర్యాప్తు మొదలు పెట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. చెడు మరియు నేర చరిత్ర గల వ్యక్తులపై ప్రత్యేక నిఘా మరియు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

మిస్సింగ్ కేసులలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి బాధితులను త్వరగా గుర్తించే చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరస్తుల ట్రాకింగ్, దొంగిలించబడిన వాహనాలను ఆధునిక సాంకేతిక వ్యవస్థ ను ఇంకా ఉపయోగించాలన్నారు. దర్యాప్తులో పారదర్శకత కోసం ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు.

జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని,

ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు.

రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా కుంభాకార దర్పణాలు, ఇంకా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్సిడెంట్ కు సంబంధించిన రిపోర్ట్స్ ను నిర్ణిత కాలవ్యవధిలో గౌరవ కోర్ట్ కు పంపించాలి.

స్మార్ట్ పోలీసింగ్ సాంకేతికత అప్లికేషన్లో భాగంగా సెంట్రల్ క్రైమ్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ , సీసీటీవీ నిఘా, డ్రోన్ సర్వైలెన్స్ మరియు ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను సమర్ధవంతంగా వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలు అందించవచ్చని తెలిపారు.

మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే గుర్తించి వాటిని క్లీన్ చేయించాలని, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, సంబంధిత నేరాలను నియంత్రించాలి.

డ్రోన్ సర్వైలెన్స్ విస్తృతంగా నిర్వహించాలి. ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలి.

బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి బాలమురళి కృష్ణ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, జబా ఇన్స్పెక్టర్ భీమా నాయక్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ జగదీష్, సీఐలు,ఎస్సైలు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.....

# మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న పాలూరు గ్రామానికి చెందిన గుంతోటి శివ శంకర్ అను వ్యక్తిని కందుకూరు టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీ చేసి అతనిని అడిషనల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.రమేష్ బాబు ఎదుట హాజరపరిచారు. మెజిస్ట్రేట్ సదరు వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు మాట్లాడుతూ ఎవరైనా మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలను తీసుకుంటామని, మద్యం మత్తులో వాహనాలు నడిపేవారికి గౌరవ కోర్టు వారు పదివేల రూపాయలు జరిమానా లను జైలు శిక్ష విధిస్తున్నారనీ తెలిపారు.కమద్యం మత్తులో వాహనాలను నడుపవద్దని కోరారు.

# చీతిరాల సత్యనారాయణ ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా





క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ నందు కొనకనమిట్ల మండలం గోట్లగట్టు గ్రామానికి చీతిరాల సత్యనారాయణ(70), బ్రెయిన్ స్టోక్ తో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు సత్యనారాయణ ,ని పరామర్శించడం జరిగింది...

# మహిళ పై దాడి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,మండలం లోని మాచవరం అదింద్ర కాలనీ లో ఒక మహిళ పై దాడి పాలిచర్ల చెంచయ్య పాలిచర్ల దానియేలు పాలిచర్ల నాతానియేలు పాలిచర్ల ప్రవీణ్ లు కలసి ఒక స్థలం విషయం లో పాలిచర్ల అశ్వని కుమార్ తో గొడవలు ఉన్నాయి. అశ్వని కుమార్ మోటార్ బైక్ పై వస్తుండగ అశ్వని కుమార్ ని కొడుతూ ఉండగా అశ్వని తల్లి పాలిచర్ల సువార్తమ్మ అడ్డుపోగా మానవత్వం మరచి చిన్నప్పుడు నుండి అన్నం పెట్టి సాకి మర్యాదగా చూస్తే మానవత్వం మరచి వివక్షత కోల్పోయి బండ బూతులు తిడుతూ రాయి తీసుకోని కొట్టగా పక్కన వారి సహాయం లో కందుకూరు ఏరియా హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ లో చేర్పించారు .డాక్టర్స్ వైద్యం అందించారు. రూరల్ పోలీస్ లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ముస్లిం మత పెద్దల పోలీసుల సమావేశం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,బక్రీదు పండగ సందర్భంగా పట్టణ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో డిఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం సమావేశం సోమవారం జరింగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా అందరూ మతసామరస్యాన్ని పాటించాలని,ఇతర మతాల మనోభావాలను గౌరవిస్తూ శాంతి వాతావరణం లో పండగ జరుపుకోవాలని చెప్పారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ షేక్ అన్వర్ బాషా ,పట్టణ ఎస్ఐ పులి శివ నాగరాజు పాల్గొన్నారు.

# సినిమా



## ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు చైల్డ్ ఆర్టిస్ట్ గుర్తున్నాడా.. ?

విక్టరీ వెంకటేశ్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీగా వరుస సినిమాలతో మెప్పిస్తున్నాడు. అయితే వెంకటేశ్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో ఎవర్ గ్రీన్ హిట్ మూవీ ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు. ఈ మూవీకి తెలుగులో ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. తెలుగు సినిమా ప్రపంచంలో వచ్చిన ది బెస్ట్ ఫ్యామిలీ డ్రామాలలో ఇది ఒకటి. ఈ చిత్రంలో వెంకటేశ్, సౌందర్య జంటగా నటించగా.. వినీత కీలకపాత్ర పోషించింది. బ్రహ్మానందం, కోట శ్రీనివాసరావు ముఖ్య పాత్రలు పోషించారు. ఇద్దరు భార్య మధ్య సతమతమయ్యే భర్త పాత్రలో వెంకీ యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. డైరెక్టర్ ఈవీవీ సత్యనారాయణ తెరకెక్కించిన ఈ చిత్రం 1996లో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా వస్తుందంటే ఇప్పటికీ టీవీలకు అతుక్కుపోతుంటారు.ఈ సినిమాలో వెంకీ, సౌందర్య, బ్రహ్మానందం కామెడీ నెక్ట్స్ లెవల్. ముఖ్యంగా వెంకటేశ్, బ్రహ్మానందం కాంబోలో వచ్చే కామెడీ సీన్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయి. ఈ సినిమా పూర్తిగా ఎలాంటి యాక్షన్ ఫైట్ సీన్స్ లేకుండా ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా సరదాగా సాగిపోతుంటుంది. అందుకే ఈ చిత్రానికి ఇప్పటికీ సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఈ చిత్రంలో మరో స్పెషల్ హైలెట్ రోల్ అంటే వెంకీ కొడుకు పాత్ర. ఈ చిత్రంలో వెంకీ, బ్రహ్మానందం పాత్రలతోపాటు ఈ చిన్నోడి కామెడీ కూడా హైలెట్ అనే చెప్పాలి.క్యూట్ లుక్స్‌తో, చిట్టి పొట్టి మాటలతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ కుర్రాడి పేరు నాగ అన్వేష్. ఈ సినిమాతో తెలుగులో ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత పలు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించి మెప్పించాడు. ప్రస్తుతం ఈ కుర్రాడు తెలుగులో హీరో అన్న సంగతి తెలుసా.. ? 2017లో ఏంజెల్ అవనే సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ఇందులో హెబ్బా పటేల్ కథానాయికగా నటించింది. అ తర్వాత వినవయ్యా రామయ్య అనే చిత్రంలోనూ నటించాడు. ఈ రెండు సినిమాలు నాగ అన్వేష్ కు అంతగా గుర్తింపు తెచ్చిపెట్టలేదు. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నాడు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?

తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు



మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..



పుచ్చకాయను 35డిగ్రీల నుండి 45డిగ్రీల మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మొనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.

కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2–3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు నొప్పి, వాంతులు లేదా నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా ఎక్కువ నీరు తాగడం జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది.

## ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!

ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.



ఆరోగ్య ప్రయోజనాలు:శ్వాసకోస వ్యాధుల నివారణ: ఉబ్బసం దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం.

చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు. నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## మహిళలు రాత్రిపూట కాఫీ తాగితే ఏమవుతుందో తెలుసా..?

చాలా మందికి రాత్రి వేళల్లో ఆఫీస్ వర్క్ చేసేటప్పుడో లేదా స్టూడెంట్స్ చదువుకునేటప్పుడో వేడివేడి కాఫీ తాగడం ఒక అలవాటు. కాఫీలోని కెఫీన్ అలసటను దూరం చేసి, మనల్ని ఉత్సాహంగా ఉంచుతుందని నమ్ముతాం. అయితే రాత్రిపూట కాఫీ లేదా కెఫీన్ ఆధారిత పానీయాలు తీసుకోవడం వల్ల కేవలం నిద్ర పట్టకపోవడమే కాదు.. అంతకంటే ప్రమాదకరమైన మానసిక మార్పులు చోటుచేసుకుంటాయని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రాత్రివేళల్లో కెఫీన్ తీసుకోవడం వల్ల ప్రవర్తనలో ఆవేశం విపరీతంగా పెరుగుతుందని, ముఖ్యంగా పురుషుల కంటే మహిళల్లోనే ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని ఎల్ పాసోలోని టెక్సాస్ విశ్వవిద్యాలయం పరిశోధకులు తేల్చారు. ఈ షాకింగ్ అధ్యయనం ప్రముఖ ఐసైన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది.మెదడుపై రాత్రి కెఫీన్ దాడి.. పగలైతే ఓకే టెక్సాస్ యూనివర్సిటీ పరిశోధన ప్రకారం.. రాత్రిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు మన మెదడు తనను తాను నియంత్రించుకునే సెల్ఫ్ కంట్రోల్ శక్తిని క్రమంగా కోల్పోతుంది. దీనివల్ల లాజికల్‌గా ఆలోచించకుండా ఆవేశపూరితంగా నిర్ణయాలు తీసుకోవడం, అనవసరమైన రిస్కులు ఫేస్ చేయడం వంటి నెగెటివ్ ప్రవర్తన పెరుగుతుంది. అయితే ఇక్కడే సైంటిస్టులు ఒక ఆశ్చర్యకరమైన విషయాన్ని గమనించారు. ఇదే కెఫీన్‌ను పగటిపూట తీసుకున్నప్పుడు మనుషుల ప్రవర్తనలో ఎలాంటి మార్పులు కనిపించలేదు. అంటే కెఫీన్ తీసుకునే సమయం మన మెదడు పనితీరును, విచక్షణను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది.

మహిళలపైనే ఆ ప్రభావం ఎక్కువ.. ఎందుకు? ఈ అధ్యయనంలో ఒక కీలకమైన జెండర్ వ్యత్యాసం వెలుగుచూసింది. పురుషులతో పోలిస్తే మహిళల్లో రాత్రిపూట కాఫీ తాగడం వల్ల వచ్చే ఆవేశం, చిరాకు చాలా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 179 మంగళవారం 26- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## మూగజీవం కోసం కన్నీరు పెట్టించిన జర్నలిస్టు ప్రయత్నం



**ప్రాణం నిలబెట్టేందుకు చివరి వరకు పోరాడిన రిపోర్టర్ నాగరాజు**

ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 25(క్రైం కౌంటర్ డెస్క్): వార్తలు రాయడమే కాదు..మానవత్వాన్ని చాటడంలో కూడా జర్నలిస్టులు ముందుంటారని 'జర్నలిస్ట్'వేముల నాగరాజు నిరూపించారు. 15వ డివిజన్ ఖాజీమాన్యంలో రోడ్డుపై కొన ఊపిరితో పడిఉన్న ఆవును గమనించిన నాగరాజు వెంటనే స్పందించారు. ఆవు చనిపోయిందని పలువురు భావించినా, ఇంకా ప్రాణం ఉందని గుర్తించి దానిని కాపాడేందుకు ప్రయత్నించారు. ఆవుకు నీళ్ల పోసి, తలను పట్టుకుని లేపేందుకు యత్నించడంతో పాటు స్థానికులకు సమాచారం అందించారు. అయితే తీవ్ర అస్వస్థతతో ఉన్న ఆ మూగజీవి చివరకు ప్రాణాలు కోల్పోయింది. “ప్రాణాపాయంలో ఉన్న ఏ జీవినైనా కాపాడటం మన బాధ్యత” అని నాగరాజు చెప్పగా, ఆయన చూపిన మానవత్వాన్ని స్థానికులు అభినందించారు

## హెల్మెట్ తప్పనిసరి.. ప్రాణ భద్రత మనందరి బాధ్యత

**ఇబ్రహీంపట్నంలో ప్రత్యేక వాహన తనిఖీలు – అవగాహన కల్పించిన పోలీసులు**



**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,మే 25(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం రింగు సెంటర్‌లో సోమవారం సాయంత్రం ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. “హెల్మెట్ మస్ట్-- డ్రైవ్ నెక్స్ట్ ” నినాదంతో వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఎస్.వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, ఏడీసీపీ జి. రామకృష్ణ సూచనలతో పశ్చిమ ఏసీపీ దుర్గారావు, ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ఏ. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోటారు వాహన చట్టాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, హెల్మెట్ ధరించే విధానం, క్లిప్ బిగించడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## ఎబోలా’పై అప్రమత్తం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** ఆఫ్రికాలో ఎబోలా వైరస్ కలకలం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల నుంచి విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయాలకు చేరుకొనే ప్రయాణికులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని నిర్ణయించింది. ఈ విషయంలో ఎయిర్‌పోర్ట్ ఆథారిటీ, జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటారని ఆరోగ్యమంత్రి సత్యకుమార్ ఆదివారం వెల్లడించారు. అలాగే విశాఖ పోర్టు అధికారులతో మాట్లాడి, ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారిపైనా దృష్టి సారించాలని సూచించారు. కొవిడ్ నాటి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎబోలా విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అత్యవసర పరిస్థితులు తలెత్తితే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్న నగరాల్లోని బోధనాస్పత్రుల్లో 15 పడకలతో ప్రత్యేకంగా ఐసొలేషన్ వార్డులు ఏర్పాటు చేస్తున్నామని.. వైరస్ నిర్ధారణ పరీక్షల కిట్లు తక్షణ అవసరాలకు సరిపడా ఉన్నాయని తెలిపారు.

## ప్రయాణికులకు నీరు, నీడ అందుబాటులో ఉండాలి





**పీఎన్‌బీఎస్‌లో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ**

**అవసరానికి తగ్గట్టు తాగునీటి పాయింట్లు పెంచాలి**

**ఏపీ,విజయవాడ,మే 25(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (పీఎన్‌బీఎస్)లో సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికులకు తాగునీరు, నీడ, పారిశుద్ధ్య సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తాగునీటి సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, అవసరానికి అనుగుణంగా మరిన్ని తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బస్ స్టేషన్‌లో తాగునీటి అందుబాటుపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్, వేసవిలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బస్ స్టేషన్‌లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వ్యాధులు వ్యాపించకుండా శానిటేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు.

## విజయవాడలో జీప్ ఫైట్ వెనుక కీలకంగా మారిన ఇగో సమస్య



**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** ఉద్రేకంతో ఊగిపోయి ఒకరి అంతు మరొకరు చూసుకోవాలనుకున్న ఆ ఇద్దరు స్నేహితులు ఇప్పుడు పశ్చాత్తాపడుతున్నారు. భారతీనగర్‌కు చెందిన బొల్ల ఓం, తాడిగడపకు చెందిన లింగమనేని రోహిత్ మధ్య స్నేహాన్ని తాడిగడపలోని బడ్డీకొట్టులో సిగరెట్ కలిపింది. రోహిత్ కంటే ఓం బలంగా ఉంటాడు. తాను ఇలా బలంగా ఉండడానికి స్టెరాయిడ్స్ కారణమని చెప్పాడు. జిమ్‌కు వెళ్లి వ్యాయామం చేసినంత మాత్రాన శరీరం సౌష్టవంగా మారదని, అందుకు స్టెరాయిడ్స్ ఉపయోగించాలని ఓం హితబోధ చేశాడు. దీంతో రోహిత్ కూడా వాడడం మొదలుపెట్టాడు. జీపులతో స్ట్రీట్ ఫైట్ తర్వాత పటమట పోలీసులు ఇద్దరికీ రక్త పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో ఓంకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. ఇద్దరి మధ్య స్టెరాయిడ్స్ వినియోగంలో రెండు నెలలుగా వివాదం జరుగుతున్నట్టు పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఓం ఇంట్లో సీ9 న్యూట్రిషన్ ఉత్పత్తులు, ఎల్–గ్లుటామైన్, ఫిష్ ఆయిల్, మల్టీ విటమిన్ బాటిళ్లు లభించాయి. రోహిత్ ఇంట్లో టెస్టోస్టెరాన్ కలిగి ఉన్న మల్టీ విటమిన్లు, నిషేధిత క్లెన్‌బుటెరోల్ హెచ్‌సీఎల్ టాబ్లెట్లు కనిపించాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. వాటి ప్రభావంతోనే ఇద్దరూ టవర్ రోడ్డులో భయానక వాతావరణాన్ని సృష్టించారని.. ప్రతీకారం తీర్చుకోవడానికే జీపుల వెనుక బేస్‌బాల్ బ్యాట్లను పెట్టుకుని తిరుగుతున్నారని వివరించారు. వారి రక్తనమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని రిమాండ్ రిపోర్టులో తెలిపారు.

## రోడ్డు ప్రమాదం.. ఆపై పక్షవాతంతో బతుకు ఛిద్రం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** కట్టుకున్న వాడు కాలం చేశాడు.. కన్నవారంటూ ఎవరూ లేకపోవడంతో సుదీర్ఘ కాలంగా పరాయి దేశంలో పాచి పనులు చేస్తూ పొట్టపోసుకున్న ఆమె.. తాను సంపాదించింది.. నిరంతరాయంగా బంధువులకు పంపించి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంది. కానీ.. చివరికి విధి వక్రించి.. అచేతనంగా మాతృభూమికి తిరిగొస్తే.. ఒక్కరు కూడా ఆమెను ఆదుకోవడానికి ముందుకు రాకపోవడంతో విమానాశ్రయం నుంచి నేరుగా అనాథ ఆశ్రమానికి చేరుకోవాల్సి వచ్చింది! ఇదీ.. శ్రీ అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లికి చెందిన దళిత మహిళ తుమ్మలూరు సుబ్బలక్ష్మమ్మ(55) దీనగాథ.

రోడ్డు ప్రమాదంతో బతుకు ఛిద్రం!

దశాబ్ద కాలంగా బహ్రెయిన్‌లో పనిచేస్తున్న సుబ్బలక్ష్మమ్మ గతేడాది అక్టోబరులో రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరారు. తర్వాత పక్షవాతానికి గురయ్యారు. స్వదేశానికి తిరిగొస్తే.. ఆమె ఆలనాపాలన చూడాల్సి వస్తుందని బంధువులు ముఖం చాటేశారు. చికిత్స పూర్తయింది. డిశ్చార్జి అయి ఇంట్లో విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినా ఆమెకంటూ ఎవరూ లేకపోవడంతో ఆసుపత్రి మంచానికే పరిమితమైంది. ఆమె దీన స్థితి బహ్రెయిన్‌లోని సామాజిక సంస్థ ప్రవాసీ లీగల్ సెల్‌కు తెలియగా.. ఈ సంస్థకు చెందిన గంగాధర్ రావు, సుధీర్ తిరునిలాత్... కడప జిల్లా ప్రవాసీ ప్రముఖుడు ఓర్సు నాగరాజును సంప్రదించారు. కదల్లేని, మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆమెను నాగరాజు, గంగాధర్ బృందం సేవలు చేస్తూ.. కూర్చోబెట్టే స్థితికి తీసుకొచ్చారు. ఆ తర్వాత కడప జిల్లా ఎర్రగుంట్ల మండలానికి తీసుకొచ్చి ఎద్దుల పెద్ద శేషమ్మ ఫౌండేషన్ ఆశ్రమంలో శనివారం చేర్పించారు. అవసరమైన వైద్య ఖర్చులు కూడా భరిస్తామని నాగరాజు ఒప్పుకొన్నారు. చెన్నై నుంచి ఆశ్రమం వరకు ఆమెను చేర్చడానికి ఏపీఎన్నార్టీ సంస్థ అంబులెన్సు సమకూర్చింది.

## సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** దేశంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ వచ్చి తీరుతుందనే విశ్వాసం తమకు ఉందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ అన్నారు. అది కాక్రోచ్ రూపంలో లేదా మరో రూపంలో వచ్చినా స్వాగతం పలుకుతామన్నారు. తిరుపతిలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'పెట్టుబడిదారులు రెండు వర్గాలుగా విడిపోయి, వారికి వారే పోటీగా మారారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమే అని శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ పరిణామాలు నిరూపించాయి. తాజాగా తమిళనాడులో సైతం వ్యవస్థీకృత పార్టీలను కాదని, కొత్తవారిని ఎన్నుకున్నారు. యువత ఆవేశపూరిత రాజకీయ, సాంఘిక, ప్రత్యామ్నాయ ఆలోచనలు రాజకీయ స్వరూపం తీసుకుంటోంది. అలాంటి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేందుకు వామపక్ష వాదులు ముఖ్యంగా సీపీఐ సిద్ధంగా ఉంటుంది. మన రాష్ట్రంలో కూడా అవినీతికి, అవినీతికి మధ్యే పోటీ ఉంది.. నీతికి, అవినీతికి మధ్య కాదు. ఉద్యమించే వారిని తుదముట్టిస్తే ఉద్యమాలు ఆగవు. వ్యవస్థలో లోపాలను సరిదిద్దుకోవాలి' అని అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్.. జనసేన నేతలపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక రాజకీయ అంశాలపై మాట్లాడినప్పుడు ఆధారం ఏమిటో నిర్దిష్టంగా చెప్పి ఉండాల్సిందన్నారు.

# నీరు ఉరకలు వేయాలి..



**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** అసాధ్యం... అనుకున్నది సుసాధ్యమవుతోంది. మట్టిపనులు తప్ప తట్టెడు కాంక్రీటు ఎరుగని పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు పూర్తిస్థాయి స్పిల్‌వే గేట్లతో నిలువెత్తు అద్భుతంగా సాక్షాత్కరిస్తోంది. అత్యాధునిక సాంకేతికత, ఇంజనీరింగ్ నైపుణ్యంతో సంక్లిష్టతలను దాటుకుని ముందుకు సాగుతోంది. గోదావరి ప్రవాహం, నిర్మాణ ప్రాంతం దృష్ట్యా... పోలవరం ప్రాజెక్టు అత్యంత సంక్లిష్టమైనది! అనేక అధ్యయనాల అనంతరం గోదావరిపై ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పుడున్న స్థలాన్ని ఎంపిక చేశారు. సాధారణంగా నదికి అడ్డంగా 'స్పిల్‌వే' నిర్మిస్తారు. రాతి పొర తగిలేదాకా వెళ్లి... అక్కడి నుంచి పునాదులు తవ్వి, కాంక్రీట్ నిర్మాణం చేపడతారు. కానీ... పోలవరం ప్రత్యేకమైనది. గోదావరి గర్భంలో లోతుకు వెళ్లేకొద్దీ ఇసుక, మట్టే! అంతలోతుల్లోకి వెళ్లి.. అక్కడి నుంచి పునాదులు తీసి స్పిల్‌వే నిర్మించడం అసాధ్యం. అందుకే... పోలవరంలో 'సైడ్ స్పిల్‌వే' అవసరమైంది.గోదావరి ప్రవాహానికి అవతల ఓ వైపు స్పిల్‌వేను నిర్మించారు. ప్రధాన ఆనకట్ట (ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ – ఈసీఆర్ఎఫ్)తో నదీ ప్రవాహాన్ని అడ్డుకుని, స్పిల్‌వే వైపు మళ్లించేలా పోలవరాన్ని డిజైన్ చేశారు. స్పిల్‌వే నిర్మాణం వంద శాతం పూర్తయింది. మిగిలింది... ఈసీఆర్ఎఫ్ నిర్మాణమే. ఈ పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీని కోసం ప్రత్యేకంగా అప్పర్ కాఫర్ డ్యామ్, లోయర్ కాఫర్ డ్యామ్‌లను నిర్మించారు. ఈ రెండింటి మధ్య... భూగర్భంలో డయాఫ్రమ్ వాల్ నిర్మించారు. దానిపైన ఈసీఆర్ఎఫ్ నిర్మిస్తున్నారు. దీనికి సమాంతరంగా కుడి, ఎడమ కాలువల పనులూ జరుగుతున్నాయి. ప్రస్తుతం తొలిదశలో సహాయ, పునరావాస కార్యక్రమాలు దాదాపుగా పూర్తయ్యాయి. ఈసీఆర్ఎఫ్ పనులు పూర్తయితే... పోలవరంలో 119 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. కుడి, ఎడమ కాలువల ద్వారా గ్రావిటీతోనే నీటిని మళ్లించవచ్చు. పోలవరం తొలిదశ పూర్తికి ప్రభుత్వం వచ్చే ఏడాది జూన్‌ను గడువుగా పెట్టుకుంది. సహాయ, పునరావాస కార్యక్రమం రెండో దశ కూడా పూర్తయితే... పోలవరంలో 194 టీఎంసీల నీటిని నిల్వ చేసే అవకాశం లభిస్తుంది.

ఇదీ పోల'వరం'

ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 194.6 టీఎంసీలు. దీర్ఘకాలం పాటు పూర్తి స్థాయిలో నీరు నిల్వ చేసుకునే అవకాశముంది. దీంతో ఏడాదిలో దాదాపు రెట్టింపు స్థాయిలో 322 టీఎంసీల దాకా గోదావరి జలాలను వాడుకునే వీలుంటుంది.

సాగు కోసం 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 23.5 లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది.

80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా నదిలోకి మళ్లించేందుకు వీలుంది. గోదావరి ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు గోదావరి జలాలను కృష్ణాకు అనుసంధానం చేస్తే 45 టీఎంసీలు ఏపీకి, 21 టీఎంసీలు కర్ణాటకకు, 14 టీఎంసీలు మహారాష్ట్రకు ఇవ్వాల్సి ఉంది.

పోలవరం ప్రాజెక్టుకు అనుబంధంగా 960 మెగావాట్ల జల విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏడాదిలో దాదాపు ఆరు నెలలపాటు ఇక్కడ విద్యుదుత్పత్తి జరిగే అవకాశముంది.

కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా రాష్ట్రంలోని 540 గ్రామాలలో 28.5 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఒడిశా,ఛత్తీస్‌గఢ్ లకు 5 టీఎంసీల నీరందుతుంది పోలవరం ప్రాజెక్టులో స్పిల్ వేను పూర్తి స్థాయిలో నిర్మించారు. అయితే... పునరావాసం, పరిహారం, నిర్వాసితుల తరలింపును దృష్టిలో ఉంచుకుని తొలి దశలో 41.15 మీటర్ల కాంటూరులో 119 టీఎంసీల నీటిని నిల్వ చేస్తారు. ఎనిమిది మండలాల పరిధిలోని 90 రెవెన్యూ గ్రామాలు, 172 హేబిటేషన్లపై ముంపు ప్రభావం ఉంటుంది. రెండు దశల్లో కలిపి 1,00,099 ఎకరాలను సేకరించాల్సి ఉండగా, 93,508 ఎకరాలు సేకరించారు. మరో 6,590 ఎకరాలు సేకరించాల్సి ఉంది. తొలి దశలో సహాయ పునరావాస కాలనీల్లో 34,360 ఇళ్లను నిర్మించాల్సి ఉండగా... 15,878 ఇళ్లను నిర్మించారు. మరో 18,482 ఇళ్లను నిర్మించాల్సి ఉంది. ఇందుకు రూ.4,935 కోట్ల నిధులు అవసరం. రెండో దశలో భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాల కోసం మరో రూ.32,000 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు.ఇంట్లో కూర్చుని మొబైల్ యాప్ ద్వారా పొలంలో మోటర్ ఆన్ చేయడం చూస్తున్నాం. కానీ... పోలవరం గేట్లను కూడా మొబైల్ ద్వారా ఆపరేట్ చేయొచ్చంటే నమ్ముతారా? స్పిల్ వేకు 48 రేడియల్ గేట్లను బిగించారు. ఒక్కో రేడియల్ గేట్ పొడవు 20.835 మీటర్లు, వెడల్పు 15.96 మీటర్లు. ఎలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లోనైనా క్షణాల్లో నిర్ణయం తీసుకుని... మొబైల్ ద్వారానే ఈ గేట్లను ఆపరేట్ చేయొచ్చు. రిమోట్ ద్వారా కూడా గేట్లను సులువుగా ఆపరేట్ చేయవచ్చు.

ప్రాజెక్టు గేట్లు అనగానే... విద్యుత్ మోటార్లతో ఇనుప గొలుసులతో ఎత్తి, దించే దృశ్యాలే గుర్తుకొస్తాయి. కానీ, పోలవరం అలా కాదు. హైడ్రాలిక్ సిలెండర్ల ద్వారా గేట్లను ఎత్తడం, దించడం చేస్తారు. అది కూడా... కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే ఆపరేట్ చేస్తారు. ఒక్కో గేటుకు రెండు హైడ్రాలిక్ సిలెండర్లు ఏర్పాటు చేశారు. వీటిని జర్మనీ నుంచి తెప్పించారు. ఒక్కో గేటు బరువు 278 టన్నులు. ఇంత భారీ గేటును హైడ్రాలిక్ సిలెండర్లే ఎత్తుతాయి.. దించుతాయి. గేట్లను సుదీర్ఘకాలం ఎత్తి ఉంచాల్సి వస్తే... మ్యాన్యువల్‌గా లాక్ చేసే వ్యవస్థనూ ఏర్పాటు చేశారు.

డయాఫ్రమ్ వాల్ రెండో సారి...పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు డయాఫ్రమ్‌వాల్ ప్రత్యేకం. నదీ గర్భంలో రాతి పొరలు తగిలేదాకా వెళ్లి... అక్కడి నుంచి పైదాకా భూమిలోనే 'కాంక్రీట్' గోడ కడుతూ రావాలి. పోలవరంలో గరిష్ఠంగా 150 మీటర్ల లోతు వరకు వెళ్లారు. సగటున 50 మీటర్ల లోతు నుంచి డయాఫ్రమ్ వాల్ నిర్మించారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎ?ఫకు ఇది కాంక్రీట్ పునాదిలాంటిది. ఇదే లేకపోతే ఈసీఆర్ఎఫ్ మెల్లమెల్లగా కుంగిపోతుంది. ఇంతటి కీలకమైన డయాఫ్రమ్ వాల్‌ను 2019కి ముందే పూర్తి చేశారు. కానీ... గత జగన్ సర్కారు నిర్లక్ష్యంతో 2020లో వచ్చిన గోదావరి వరదకు డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిన్నది. నిపుణుల సూచనల మేరకు మళ్లీ డయాఫ్రమ్ వాల్ కట్టాల్సి వచ్చింది. డయాఫ్రమ్ వాల్ పూర్తయితే తప్ప ఈసీఆర్ఎఫ్ పనులు సాగవు. అందుకే... కూటమి ప్రభుత్వం శరవేగంగా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసింది.

ఈసీఆర్ఎఫ్ చకచకా..

రెండో డయాఫ్రమ్‌వాల్ ఈ ఏడాది ఏప్రిల్‌కు పూర్తయింది. దీనిపై ప్రస్తుతం ఎర్త్ కమ్ రాక్‌ఫిల్(ఈసీఆర్ఎఫ్) డ్యామ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌ను 53.32 మీటర్ల ఎత్తులో మట్టి, ఇసుక, రాళ్లతో నిర్మిస్తున్నారు. దీనిని రెండు కొండల మధ్య గ్యాప్–1, గ్యాప్–2గా నిర్మిస్తున్నారు. దీని పొడవు... 1.37 కిలోమీటర్లు. దీనిని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

ప్రకంపనలను తట్టుకునేలా...

డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో ప్లాస్టిక్ కాంక్రీట్ ఉపయోగించారు. ప్రకంపనలను తట్టుకునేలా పకడ్బందీగా ఈ నిర్మాణం చేపట్టారు.

ప్రతి దశలో 'పరీక్ష'

'సమయంలేదు మిత్రమా! ఏదోలా పనులు చేసి, ప్రాజెక్టును పూర్తి చేశామని అనిపించుకుందాం'... ఇదేమీ చెల్లదిక్కడ! వరద గోదావరిని నిలిపి పట్టి... పద్ధతిగా కాలువలకు మళ్లించే ప్రాజెక్టు ఇది! అందుకే... ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కాంట్రాక్టు సంస్థతో పాటు సాగునీటి శాఖ ఇంజనీర్లూ ప్రమాణాల ప్రకారం పనులను పరీక్షిస్తున్నారు. చివర్లో... పోలవరం జాతీయ ప్రాజెక్టు కావడంతో కేంద్ర జలసంఘం ప్రతినిధులు రంగంలోకి దిగుతారు. ప్రస్తుతం జరుగుతున్న ఈసీఆర్ఎఫ్ నిర్మాణాన్ని సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రిసెర్చ్ స్టేషన్(సీఎస్ఎంఎస్ఆర్), విదేశాలకు చెందిన నిపుణుల బృందం వేర్వేరుగా తనిఖీలు చేస్తున్నాయి.జగన్ పాలనలో ఇలా...

2019లో జగన్ సీఎం అయ్యాక పోలవరం ప్రాజెక్టు పనులు నిలిపేశారు. 2020లో గోదావరి నదికి వచ్చిన 14 లక్షల క్యూసెక్కుల వరదకు డయాఫ్రమ్‌వాల్ దెబ్బతింది. 2019–24 మధ్య ఐదేళ్లకాలం ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి పురోగతీ లేదు. నిర్దేశిత లక్ష్యం మేరకు 2020లోనే ప్రాజెక్టు పూర్తయింటే.. 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరందేది. 23.5 లక్షల ఎకరాల స్థిరీకరణ జరిగేది. ఎడమ, కుడి ప్రధాన కాలువల గుండా గ్రామాలకు తాగు నీరందేది. అదేవిధంగా వేల కోట్ల విలువైన జల విద్యుత్తూ రాష్ట్రానికి అందేది. జగన్ సర్కారు నిర్వాకంతో భారీ నష్టం జరిగింది. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాకే పనుల్లో మళ్లీ కదలిక వచ్చింది. కొత్త డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించారు. వచ్చే మార్చినాటికి ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌ను పూర్తి చేస్తే.. ప్రాజెక్టులో కాంక్రీట్, ఎర్త్, రాక్‌తో కూడిన నిర్మాణాలన్నీ పూర్తయినట్లేనని జలవనరుల శాఖ ఇంజనీర్లు చెబుతున్నారు.

పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు డయాఫ్రమ్‌వాల్ ప్రత్యేకం. నదీ గర్భంలో రాతి పొరలు తగిలేదాకా వెళ్లి... అక్కడి నుంచి పైదాకా భూమిలోనే 'కాంక్రీట్' గోడ కడుతూ రావాలి. పోలవరంలో గరిష్ఠంగా 150 మీటర్ల లోతు వరకు వెళ్లారు. సగటున 50 మీటర్ల లోతు నుంచి డయాఫ్రమ్ వాల్ నిర్మించారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎ?ఫకు ఇది కాంక్రీట్ పునాదిలాంటిది. ఇదే లేకపోతే ఈసీఆర్ఎఫ్ మెల్లమెల్లగా కుంగిపోతుంది. ఇంతటి కీలకమైన డయాఫ్రమ్ వాల్‌ను 2019కి ముందే పూర్తి చేశారు. కానీ... గత జగన్ సర్కారు నిర్లక్ష్యంతో 2020లో వచ్చిన గోదావరి వరదకు డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిన్నది. నిపుణుల సూచనల మేరకు మళ్లీ డయాఫ్రమ్ వాల్ కట్టాల్సి వచ్చింది. డయాఫ్రమ్ వాల్ పూర్తయితే తప్ప ఈసీఆర్ఎఫ్ పనులు సాగవు. అందుకే... కూటమి ప్రభుత్వం శరవేగంగా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసింది.

ఈసీఆర్ఎఫ్ చకచకా..

రెండో డయాఫ్రమ్‌వాల్ ఈ ఏడాది ఏప్రిల్‌కు పూర్తయింది. దీనిపై ప్రస్తుతం ఎర్త్ కమ్ రాక్‌ఫిల్(ఈసీఆర్ఎఫ్) డ్యామ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌ను 53.32 మీటర్ల ఎత్తులో మట్టి, ఇసుక, రాళ్లతో నిర్మిస్తున్నారు. దీనిని రెండు కొండల మధ్య గ్యాప్–1, గ్యాప్–2గా నిర్మిస్తున్నారు. దీని పొడవు... 1.37 కిలోమీటర్లు. దీనిని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

ప్రకంపనలను తట్టుకునేలా...

డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో ప్లాస్టిక్ కాంక్రీట్ ఉపయోగించారు. ప్రకంపనలను తట్టుకునేలా పకడ్బందీగా ఈ నిర్మాణం చేపట్టారు.

ప్రతి దశలో 'పరీక్ష'

'సమయంలేదు మిత్రమా! ఏదోలా పనులు చేసి, ప్రాజెక్టును పూర్తి చేశామని అనిపించుకుందాం'... ఇదేమీ చెల్లదిక్కడ! వరద గోదావరిని నిలిపి పట్టి... పద్ధతిగా కాలువలకు మళ్లించే ప్రాజెక్టు ఇది! అందుకే... ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కాంట్రాక్టు సంస్థతో పాటు సాగునీటి శాఖ ఇంజనీర్లూ ప్రమాణాల ప్రకారం పనులను పరీక్షిస్తున్నారు. చివర్లో... పోలవరం జాతీయ ప్రాజెక్టు కావడంతో కేంద్ర జలసంఘం ప్రతినిధులు రంగంలోకి దిగుతారు. ప్రస్తుతం జరుగుతున్న ఈసీఆర్ఎఫ్ నిర్మాణాన్ని సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రిసెర్చ్ స్టేషన్(సీఎస్ఎంఎస్ఆర్), విదేశాలకు చెందిన నిపుణుల బృందం వేర్వేరుగా తనిఖీలు చేస్తున్నాయి.జగన్ పాలనలో ఇలా...

2019లో జగన్ సీఎం అయ్యాక పోలవరం ప్రాజెక్టు పనులు నిలిపేశారు. 2020లో గోదావరి నదికి వచ్చిన 14 లక్షల క్యూసెక్కుల వరదకు డయాఫ్రమ్‌వాల్ దెబ్బతింది. 2019–24 మధ్య ఐదేళ్లకాలం ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి పురోగతీ లేదు. నిర్దేశిత లక్ష్యం మేరకు 2020లోనే ప్రాజెక్టు పూర్తయింటే.. 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరందేది. 23.5 లక్షల ఎకరాల స్థిరీకరణ జరిగేది. ఎడమ, కుడి ప్రధాన కాలువల గుండా గ్రామాలకు తాగు నీరందేది. అదేవిధంగా వేల కోట్ల విలువైన జల విద్యుత్తూ రాష్ట్రానికి అందేది. జగన్ సర్కారు నిర్వాకంతో భారీ నష్టం జరిగింది. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాకే పనుల్లో మళ్లీ కదలిక వచ్చింది. కొత్త డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించారు. వచ్చే మార్చినాటికి ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌ను పూర్తి చేస్తే.. ప్రాజెక్టులో కాంక్రీట్, ఎర్త్, రాక్‌తో కూడిన నిర్మాణాలన్నీ పూర్తయినట్లేనని జలవనరుల శాఖ ఇంజనీర్లు చెబుతున్నారురివర్ స్లూయిజ్‌లూ...

సాధారణంగా ఇతర ప్రాజెక్టుల్లో స్పిల్‌వే గేట్ల నుంచి లేదా ఒక కెనాల్ నుంచి మాత్రమే నీటిని కిందికి వదులుతుంటారు. కానీ... పోలవరంలో ప్రత్యేకంగా పది 'రివర్ స్లూయిజ్' గేట్లు ఏర్పాటు చేశారు. ఇవి... పైకి కనిపించవు. ఈ గేట్లు తెరిచినప్పుడు స్పిల్‌వే గేట్ల కిందుగా గోదావరి ప్రవాహం కిందికి వెళుతుంది. డ్యామ్ కనీస నీటి మట్టం నుంచి కూడా ధవళేశ్వరం బ్యారేజీకి నిరంతరంగా 20వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రివర్ స్లూయిజ్ గేట్లు పూడికను కూడా నివారిస్తాయి.ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్ర దాకా గోదావరి జలాలను తరలిస్తారు. హెడ్ రెగ్యులేటర్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇది వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతుందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. దాని తర్వాత కీలకమైన సొరంగ నిర్మాణం చివరి దశకు చేరుకుంది. సుమారు కిలోమీటరు పొడవునా 18.5 మీటర్ల చొప్పున వెడల్పు–ఎత్తులో నిర్మిస్తున్న సొరంగం పూర్తిగా తవ్వారు. లైనింగ్ పనులు 80 శాతం పూర్తయ్యాయి. ఈ సొరంగం తర్వాత బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉంది. దీనికి మూడు వైపుల కొండ సానువులు ఉన్నాయి. ఒకవైపు మాత్రమే నిర్మించాల్సిన కేఎల్ బండ్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఆఫ్ టేక్ రెగ్యులేటర్ ద్వారా ఎడమ ప్రధాన కాలువలోకి నీరు ప్రవహిస్తుంది. ఎడమకాలువ ద్వారా 20,000 క్యూసెక్కుల గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలిస్తారు. విశాఖ నగరానికి, ఉక్కు పరిశ్రమలకూ అవసరమైన నీటిని అందిస్తారు.కుడి, ఎడమ ప్రధాన కాలువ పనులు పోలవరం సాగునీటి ప్రాజెక్టులో అత్యంత కీలకమైన కుడి, ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ కాలువల ద్వారా తాగు, సాగు నీటి అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను నిర్దేశిత లక్ష్యాలకు చేరుస్తారు. కుడి ప్రధాన కాలువలో జంట టన్నెళ్ల పనులు దాదాపు పూర్తయ్యాయి. ఒక్కో టన్నెల్ సామర్థ్యం 20,000 క్యూసెక్కులు. ఈ ఏడాది జూలై నాటికి పనులు పూర్తిచేస్తామని అధికారులు చెబుతున్నారు. కుడి ప్రధాన కాలువ కనెక్టివిటీ ద్వారా కృష్ణా నదికి గోదావరి జలాలను తరలిస్తారు. అలాగే పోలవరం–నల్లమలసాగర్ అనుసంధాన ప్రక్రియను చేపట్టవచ్చు.గోదావరి పేరు చెప్పగానే పాపికొండల విహార యాత్ర గుర్తుకొస్తుంది. ప్రస్తుతం యాత్ర ప్రారంభమయ్యే చోటు మారింది. ప్రాజెక్టులో ఎడమ కాలువ పూర్తయిన తర్వాత... ఎంచక్కా 'నేవిగేషన్ కెనాల్' గుండానే పడవ ప్రయాణం సాగుతుంది. ఇందులో కొంత భాగం సొరంగంలోనూ సాగుతుంది. పర్యాటకులకు అద్భుతమైన అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం ప్రతిపాదన దశలో ఉంది. 48 గేట్లతో పోలవరం స్పిల్‌వే నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ప్రాజెక్టులో ఇదే కీలకం. 'ఫుల్ రిజర్వాయర్ లెవెల్'.. 45.72 మీటర్ల ఎత్తులో 194 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా దీనిని నిర్మించారు. గోదావరి నదికి వరద వచ్చినప్పుడు ఈ స్పిల్‌వే గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

# హిందువులకు భూమన క్షమాపణ చెప్పాలి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా భూమన కరుణాకర రెడ్డి వ్యవహరిస్తున్నారు. తక్షణం కోట్లాదిమంది హిందువులకు ఆయన క్షమాపణ చెప్పాలి' అని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి, గౌరవాధ్యక్షుడు అట్లూరి నారాయణరావు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఆదివారం భూమన ఇంటి ముట్టడికి శిల్పారామం నుంచి బయల్దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు శిల్పారామం వద్ద గేట్లు మూసేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ కార్యకర్తలు శ్రీవారి ఆలయం, తిరుమల గురించి తప్పుగా మాట్లాడితే వారించకుండా మరింత దిగజారి హిందూమతాన్ని కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ పేరుతో వైసీసీ సోషల్ మీడియా, రాజకీయ వేదికలపై టీటీడీని అప్రతిష్టపాలు చేస్తున్నారని.. తక్షణం శ్రీవారికి, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, మాజీ చైర్మన్ ట్యాగ్‌లైన్‌ను రాజకీయ వేదికలపై వాడరాదని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రమంతా ముఖ్య పట్టణాల్లో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. 'కత్తులు సాన పట్టించుకుని వైసీపీ నేతలు బహిరంగంగా రప్పారప్పా అంటే పట్టించుకోని మీరు.. శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే మమ్మల్ని అడ్డుకుంటారా' అని పోలీసులను ప్రశ్నించారు.

తిరుమల క్షేత్ర పరిరక్షణ మాకు ముఖ్యం

రాజకీయాలతో తమకు సంబంధం లేదని తిరుమల క్షేత్ర పరిరక్షణ తమకు ముఖ్యమని శ్రీనివాసానంద సరస్వతి, అట్లూరి నారాయణరావు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. భూమనను క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తే సాధుసంతులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తిరుమలను వ్యాపార కేంద్రంగా భూమన మార్చడం నిజం కాదా అని నిలదీశారు. ఈ అంశాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అనంతరం కరుణాకర రెడ్డికి సద్బుద్ధి కలగాలని కోరుతూ సాధుసంతులు తమ కమండలంలోని నీళ్లతో మంత్రోచ్చారణ చేసి కిందకు వదిలారు. తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు ఓంకార్, సాధువులు శివానందస్వామి, దయానందస్వామి తదితరులు పాల్గొన్నారు.



టీటీడీ చైర్మన్ అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటా: భూమన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటానని భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఆదివారం తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడారు.

# ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** కర్నూలు జిల్లాలో శనివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. కర్నూలు నగరంలో పాటుగా ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. వర్షానికి భారీ ఈదురుగాలులు తోడుకావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఎక్కడ చూసినా హోర్డింగులు, ఫ్లెక్సీలు, చెట్లు, చెట్లకొమ్మలు, విరిగి పడటంతో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. కర్నూలు జిల్లాలోని 5 మండలాలు, 29 గ్రామాల్లో గాలివాన ధాటికి విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని విద్యుత్ అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించారు. విద్యుత్‌శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్‌లైన్ల మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ లేకపోవడంతో ప్రజలు కనీస అవసరాలకు అల్లాడిపోయారు. కొన్ని ప్రాంతాల్లో 24 గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

విద్యుత్‌శాఖకు రూ.1.25 కోట్ల నష్టం

జిల్లాలో శనివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు రూ.1.25 కోట్ల నష్టం కలిగింది. 33 కేవీ స్తంభాలు ఐదు, 11 కేవీ స్తంభాలు 239, 225 ఎల్‌టీ స్తంభాలు నేలకొరిగాయి. అదేవిధంగా 15 కిలోమీటర్ల మేర 11 కేవీ లైన్, 48 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్, 17 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. నగరంలో ఎక్కువగా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దాదాపు 150–200 ప్రాంతాల్లో విద్యుత్‌తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరో వైపు కర్నూలు ఎస్ ఈ పి.ప్రద?పకుమార్ ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి నుంచే మరమ్మతు పనులు చేపట్టారు. రేయింబవళ్లు లైన్లలో పనిచేస్తూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

జిల్లాలో శనివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు రూ.78.52 లక్షలు నష్టం కలిగింది. జిల్లా వ్యాప్తంగా 33 కేవీ స్తంభాలు ఐదు, 11 కేవీ స్తంభాలు 229, 11కేవీ పీడర్స్ 59, ఎల్‌టీ స్తంభాలు 239 నేలకొరిగాయి. అదేవిధంగా 15 కిలోమీటర్ల మేర 11 కేవీ లైన్, 13.5 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్, 17 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. నగరంలో ఎక్కువగా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దాదాపు 150–200 ప్రాంతాల్లో విద్యుత్‌తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరో వైపు కర్నూలు ఎస్‌ఈ పి.ప్రద?పకుమార్ ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి నుంచే మరమ్మతు పనులు చేపట్టారు. రేయింబవళ్లు లైన్లలో పనిచేస్తూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని శ్రీనివాసనగర్‌లో 132 కేవీ విద్యుత్ లైన్ ఇళ్ల మధ్యలో ఉంది. ఆ లైన్ టవర్ టు టవర్ మధ్యలో విద్యుత్ తీగలు దెబ్బతిన్నాయి. గాలుల వేగానికి ఆ తీగలు తెగిపోయి ఉంటే భారీ ప్రమాదమే జరిగేది. ఉదయమే సగానికి పైగా తెగి పోయిన 132 కేవీ లైన్ తీగలను గుర్తించిన డీఈఈలు అదినారాయణ, జగదీశ్‌కుమార్, ఉశేనివలి, హాట్‌లైన్ సీఎఫ్‌ఎం సిబ్బంది సి.బసవయ్య, గంగరాజులు 12 గంటల పాటు శ్రమించి విద్యుత్ తీగలను పునరుద్ధరించారు.

ఉద్యోగనగర్‌లో అంధకారం వర్షం కారణంగా శనివారం సాయంత్రం 5 గంటలకు కరెంట్ పోగా ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు అధికారులు కరెంట్ ఇవ్వలేక పోయారని ఉద్యోగనగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఏఈ కార్యాలయం, లైన్‌మెన్‌లకు సమాచారం ఇచ్చినా సరిగా స్పందించలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు తాగడానికి మంచినీరు లేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. సంబంధిత విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పగిద్యాల మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ గొర్రెల కాపరి పిడుగుపాటుకు మృతిచెందాడు. నందికొట్కూరు పట్టణం వడ్డెపేట కాలనీకి చెందిన కందాల రాముడు(60) పగిద్యాల మండలం సంగిరేణి పల్లె వద్ద గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. అక్కడ పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంటేశ్వర్లు నివాళుర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా మృతి చెందిన రాముడికి ముగ్గురు కుమారులు సంతానం. శనివారం అర్ధరాత్రి గాలివాన బీభత్సానికి కర్నూలు నగరం అతలాకుతలమైంది. ఈ క్రమంలో మున్సిపల్ యంత్రాంగం చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. శిక్షణ నిమిత్తం హైదరాబాద్ పర్యటన ముగించుకుని వచ్చిన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెల్లవారుజాము 4 గంటల నుంచే నగరంలో పర్యటించారు. తెల్లవారుజాము నుంచే అధికారులు సైతం క్లియరెన్స్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో అధికారులు, పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచి సాయంత్రం దాకా వీధుల్లో పర్యటించారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోకి వెళ్లి ముమ్మర చర్యలు చేపట్టారు. గంటల వ్యవధిలోనే చెట్ల తొలగింపును పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు... మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘుతో కలసి రోడ్డుకు అడ్డుగా పడిన చెట్లను తొలగించడం విశేషం. ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర అత్యవసర పరిస్థితుల సమయాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యల్లో ఎప్పుడు యువత సేవాభావంతో ముందుండాలని కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండ అన్ని శాఖలతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు రాజు, మునిస్వామి, రవి, రమేష్, హుస్సేన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇలాగైతే.. గణన ఎలాగ?

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** జిల్లాలో కొనసాగుతున్న ఇళ్ల గణనలో గణకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి పెద్ద కొన్ని ప్రశ్నలకు సర్వేకు సంబంధించి జవాబు దాటేస్తుంటే మరికొన్ని చోట్ల డోర్ నెంబరు కలిగి శాశ్వతంగా, తాత్కాలికంగా మూతపడ్డ ఇళ్లతో సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఆ ఇళ్లల్లో నివాసముంటున్నారో లేదో అనే వివరాలు గ్రామీణ ప్రాంతాల్లో చెబుతున్నా మున్సిపల్ ప్రాంతాల్లో, చిత్తూరు నగరంలో మాత్రం తమకు తెలియదనే సమాధానం వస్తోంది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని 13 మండలాల్లో ఇలాంటి సంకట పరిస్థితి అధికంగా ఉందని గణకులు వాపోతున్నారు. శాశ్వతంగా మూతపడ్డ ఇళ్లు 78,629.. తాత్కాలికంగా మూతపడ్డవి (డోర్ లాక్డ్) 5555 ఇళ్లున్నాయి. దీనివల్ల ఇళ్ల గణనలో చిత్తూరుజిల్లా వెనుకబడి పోతోంది. డోర్ నెంబర్లున్న ఇళ్ల పరిస్థితి ఇలాగుంటే డోర్ నెంబర్లు లేకుండా అక్కడక్కడా శివారులో వాటి గణన మరింత క్లిష్టంగా మారింది. ఈ క్రమంలో 30వ తేదీలోగా ఇళ్ల గణన ఎలా పూర్తి చేయాలనే దానిపై చర్చ జరుగుతోంది.

5,97,046 ఇళ్ల గణన పూర్తి

జిల్లాలో 28 మండలాలు, మూడు మున్సిపాలిటీలు, చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 5,87,827 ఇళ్లు ఉండగా.. ఆదివారం నాటికి 5,97,046 ఇళ్ల గణన పూర్తయింది. ఇందులో పలు సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు నివాసాల్లేకుండా 84,184 ఇళ్లు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో మున్సిపాలిటీలు.. కుప్పంలో 3980, పలమనేరులో 4086, నగరిలో 2658, మండలాలు.. వీకోటలో 3457, బంగారుపాళ్యంలో 3007, గంగవరంలో 2757 చొప్పున (గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో) 78,629, చిత్తూరు నగరంలో 5555 ఇళ్లున్నాయి. ఇక తాత్కాలికంగా మూతపడ్డ (డోర్ లాక్డ్) ఇళ్లు గ్రామీణ ప్రాంతాల్లో 4333, చిత్తూరు నగరంలో 1222 కలిపి 5555 ఉన్నాయి. జిల్లా సరిహద్దులోని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో నివసిస్తూ జిల్లాలో సైతం ఉంటూ పింఛన్లు, రేషన్ బియ్యం వంటి పథకాలను పొందేందుకు సమీపంలోని 13 మండలాల ప్రజలు వస్తుంటారని గుర్తించారు. వీరంతా ప్రతి నెలా 1–5 తేదీల మధ్య జిల్లాకు వచ్చి ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ఫోన్ ద్వారా వివరాలను సేకరించేందుకు గణకులు ప్రయత్నిస్తున్నారు

# అకాల వర్షం.. అపార నష్టం



**జుమాలదిన్నెలో నేలకొరిగిన 50 విద్యుత్ స్తంభాలు, 6 ట్రాన్స్‌ఫార్మర్లు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు**

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** మండలంలోని జుమాలదిన్నె గ్రామంలో శనివారం కురిసిన అకాల వర్షానికి అపార నష్టం వాటి ల్లింది. ఈదురుగాలుల ధాటికి గ్రామంలో సుమారు 50కి పైగా విద్యుత్ స్తంభాలు, 6 భారీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. వీటితో పాటు 33కేవీ అండర్ గ్రౌండ్ కేబుల్ కిట్ కూడా దెబ్బతిం దని మండల విద్యుత్ శాఖ ఏఈ వీరేష్ తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు

విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోవడంతో జుమాలదిన్నె గ్రామంలో అంధకారం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఏఈ వీరేష్ తన సిబ్బందితో కలిసి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

మంత్రాలయంలో గాలివాన బీభత్సం

మంత్రాలయం: మండలంలోని మాధవరం, చెట్నహళ్లి, సూగూరు, బూదూరు, వగరూరు, తిమ్మాపురం, మాల పల్లి, రచ్చుమర్రి గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించాయి. శనివారం రాత్రి ఉరుములు, గాలి, వానతో మూడుగంటలతో పాటు ఏకధాటిగా గాలి వాన కురిసింది. ఎండవేడిమి, ఉక్కపోతతో ఉన్న వాతావరణం చల్లబడింది. అయితే చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిగ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, వైర్లు తెగిపోవడంతో అంధకారం నెలకొంది. ఆదివారం విద్యుత్ అధికారులు మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

నేలకూలిన చెట్లు విద్యుత్ స్తంభాలు

పెద్దకడబూరు: మండల కేంద్రంలో శనివారం గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఎస్సీ కాలనీలో రాజు ఇంటి దగ్గరలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగి ఇంటిపై నేలకూలింది. విద్యుత్ సరఫరా జరిగి ఉంటే తమ పరిస్థితి ఏమిటిని బాధితుడు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించామని, ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ స్తంభాన్ని తొలగించి వేరొకచోట ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కాలనీ వాసులు కోరారు.

విద్యుత్ శాఖకు భారీ నష్టం

కౌతాళం: మండలంలో శనివారం వీచిన ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ శాఖకు భారీగా ఆస్తి నష్టం కలిగింది. ముఖ్యంగా మండలంలోని బంటకుంట, చిరుతాపల్లి, మల్లనహట్టి గ్రామాల్లో దాదాపు 50 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని మండల ఏఈ నరసన్న తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి విద్యుత్ శాఖ దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టారు. పూర్తిగా విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఒకటి రెండు రోజుల్లో అన్ని చోట్ల పనులు ముగిస్తామన్నారు.

# లక్షలాది మంది భక్తులతో మార్మోగిన మంత్రాలయం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** తుంగాతీరాన కొలువై ఉన్న ప్రముఖ ఆధ్మాత్మిక క్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి శ్రీమఠం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. భక్తులు లక్షలాదిగా తరలిరావడంతో క్షేత్ర వీధులన్నీ రద్దీగా కనిపించాయి. దక్షిణాది రాష్ట్రాలతో పాటు మహా రాష్ట్ర నుంచి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి రాత్రి వరకు అశేష భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఇసుకేస్తే రాలనంత భక్తులతో మంత్రాలయం పురవీధులు భక్తసాగరంలా నిండిపోయాయి. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, మధ్వమార్గ్,తుంగభద్ర, వేదపాఠశాల కారిడార్లు, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, తుంగభద్ర నది తీరం భక్తులతో కోలాహలంగా మారింది. తుంగభద్ర నదిలో పుణ్య స్నానాలు ఆచరించి గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సీఐ దస్తగిరిబాబు, ఎ?సఐ మల్లికార్జున, పోలీసులు, శ్రీమఠం సెక్యూరిటీ ఆధ్వర్యంలో శ్రీమఠం మధ్వమార్గ్ ప్రాంగణంలో క్యూలైన్లు అదనంగా ఏర్పాటు చేశారు. ప్రసాదాల కొరత రాకుండా మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్, శ్రీపతిఆచార్, ఐపీ నరసింహామూర్తి, అనంతపురాణిక్



తదితరులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు బారికేడ్లను పర్యవేక్షించారు. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనానికి ఆరుగంటల సమయం పట్టింది. ఊహించని రీతిలో భక్తులు తరలిరావడంతో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారింది.

# వైసీపీ నాయకులకు తీసిపోని కూటమి నాయకులు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 25:** జిల్లాలో ఏపీ ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో 1,233 నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలు ఉన్నాయి. 6.86 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 23 లక్షల మంది పేదలకు ఒక్కొక్కరికి ఐదు కిలోలు చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నారు. ప్రతి నెల దాదాపు 11 వేల మెట్రిక్ టన్నులు బియ్యం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. రేషన్ బియ్యం రూపంలో సుమారుగా నెలకు రూ.50.60 కోట్లు చొప్పున ఏడాదికి రూ.607 కోట్లు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. ఆకలితో అలమటించే నిరుపేదలకు 'ఆహార భద్రత' కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ఏటా రూ.వేల కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తూ ఉచిత, రాయితీ బియ్యం సరఫరా చేస్తున్నారు. పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కులకు కాసుల పంట పండిస్తోంది. నాడు వైసీపీ పాలకుల అండతో అక్రమార్కులు పెట్రేగిపోయారు. తామేమి తక్కువ కాదన్నట్లు కూటమి ప్రభుత్వంలోనూ బియ్యం అక్రమార్కులు ఇష్టారాజ్యంగా సరిహద్దులు దాటిస్తున్నారు. అయితే.. ప్రభుత్వాలతో పాటు ప్రజా ప్రతినిధులు మారారే తప్ప పలు నియోజకవర్గాల్లో అప్పుడు ఇప్పుడు బియ్యం డాన్లతో హవా సాగిపోతోంది. దొరికితే దొంగలు.. లేదంటే దొరల్లా మాఫియా చెలరేగిపోతుంటే, నామ మాత్రపు కేసులతో అధికారులు సరిపుచ్చుకుంటున్నారు. కంటికి కనిపించని మహా కుంభకోణం ఇది. కర్ణాటక నుంచి మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు, అక్కడి నుంచి వివిధ మద్యం తయారి పరిశ్రమలకు పేదల బియ్యం సరఫరా అవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

నాడూ.. నేడూ వారిదే ఇష్టారాజ్యం

కర్నూలు కేంద్రంగా వైసీపీ హయాంలో చక్రం తిప్పిన బియ్యం డాన్ ఇప్పుడు కూడా హవా సాగిస్తున్నారు. బుధవారపేట, ఓల్డ్ టౌన్‌లో ఉంటున్న మరో ఇద్దరు బియ్యం అక్రమ రవాణాలో ఆరితేరిపోయారు. రేషన్ డీలర్లు, ఇంటింటి నుంచి బియ్యం సేకరించే దళారుల ద్వారా రేషన్ బియ్యం సేకరించి తుంగభద్ర నది దాటిస్తున్నారు. అక్కడి నుంచి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చేరుస్తున్నారు. కర్నూలు, పాణ్యం, కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాల్లో ఆ డాన్‌దే హవా. కొందరు అధికారులు, కూటమి ముఖ్యనాయకులు కొందరు ఆ డాన్‌కు రెడ్ కార్పెట్ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి నెల నాలుగు నియోజకవర్గాల నుంచి 75–100 లారీలు బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం.

పత్తికొండ మండలం హోసూరు కేంద్రంగా లేడీడాన్ ఒకరు బియ్యం అక్రమ రవాణాలో దూసుకుపోతున్నారు. వైసీపీ హయాంలోనూ, ఇప్పుడూ ఆ లేడీ డాన్‌దే హవా. డీలర్లు, ప్రత్యేకంగా నియమించుకున్న దళారుల ద్వారా సేకరించిన బియ్యం నెలనెల 10–15 లారీలు హోసూరు, మొలగవెల్లి, ఆలూరు, హోలహర్వి మీదుగా కర్ణాటక రాష్ట్రం బళ్లారికి తరలిస్తున్నారు. కూటమి నాయకులు అండతో లేడీడాన్ పెట్రేగిపోతుందనే ఆరోపణలు ఉన్నాయి.

ఆదోని కేంద్రంగా కూటమి నేతల అండతో బియ్యం మాఫియా సాగిస్తున్న బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు..?

# సినిమా



## ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు చైల్డ్ ఆర్టిస్ట్ గుర్తున్నాడా.. ?

విక్టరీ వెంకటేశ్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీగా వరుస సినిమాలతో మెప్పిస్తున్నాడు. అయితే వెంకటేశ్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో ఎవర్ గ్రీన్ హిట్ మూవీ ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు. ఈ మూవీకి తెలుగులో ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. తెలుగు సినిమా ప్రపంచంలో వచ్చిన ది బెస్ట్ ఫ్యామిలీ డ్రామాలలో ఇది ఒకటి. ఈ చిత్రంలో వెంకటేశ్, సౌందర్య జంటగా నటించగా.. వినీత కీలకపాత్ర పోషించింది. బ్రహ్మానందం, కోట శ్రీనివాసరావు ముఖ్య పాత్రలు పోషించారు. ఇద్దరు భార్య మధ్య సతమతమయ్యే భర్త పాత్రలో వెంకీ యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. డైరెక్టర్ ఈవీవీ సత్యనారాయణ తెరకెక్కించిన ఈ చిత్రం 1996లో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా వస్తుందంటే ఇప్పటికీ టీవీలకు అతుక్కుపోతుంటారు.ఈ సినిమాలో వెంకీ, సౌందర్య, బ్రహ్మానందం కామెడీ నెక్స్ట్ లెవల్. ముఖ్యంగా వెంకటేశ్, బ్రహ్మానందం కాంబోలో వచ్చే కామెడీ సీన్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయి. ఈ సినిమా పూర్తిగా ఎలాంటి యాక్షన్ ఫైట్ సీన్స్ లేకుండా ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా సరదాగా సాగిపోతుంటుంది. అందుకే ఈ చిత్రానికి ఇప్పటికీ సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఈ చిత్రంలో మరో స్పెషల్ హైలెట్ రోల్ అంటే వెంకీ కొడుకు పాత్ర. ఈ చిత్రంలో వెంకీ, బ్రహ్మానందం పాత్రలతోపాటు ఈ చిన్నోడి కామెడీ కూడా హైలెట్ అనే చెప్పాలి.క్యూట్ లుక్స్‌తో, చిట్టి పొట్టి మాటలతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ కుర్రాడి పేరు నాగ అన్వేష్. ఈ సినిమాతో తెలుగులో ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత పలు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించి మెప్పించాడు. ప్రస్తుతం ఈ కుర్రాడు తెలుగులో హీరో అన్న సంగతి తెలుసా.. ? 2017లో ఏంజెల్ అనే సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ఇందులో హెబ్బా పటేల్ కథానాయికగా నటించింది. అ తర్వాత వినవయ్యా రామయ్య అనే చిత్రంలోనూ నటించాడు. ఈ రెండు సినిమాలు నాగ అన్వేష్ కు అంతగా గుర్తింపు తెచ్చిపెట్టలేదు. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నాడు.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?



తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..



పుచ్చకాయను 35లీజ నుండి 45లీజ మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మొనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.

కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2–3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు నొప్పి, వాంతులు లేదా నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా ఎక్కువ నీరు తాగడం జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది.

## ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!



ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.

ఆరోగ్య ప్రయోజనాలు:శ్వాసకోస వ్యాధుల నివారణ: ఉబ్బసం దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం.

చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు. నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## మహిళలు రాత్రిపూట కాఫీ తాగితే ఏమవుతుందో తెలుసా..?

చాలా మందికి రాత్రి వేళల్లో ఆఫీస్ వర్క్ చేసేటప్పుడో లేదా స్టూడెంట్స్ చదువుకునేటప్పుడో వేడివేడి కాఫీ తాగడం ఒక అలవాటు. కాఫీలోని కెఫీన్ అలసటను దూరం చేసి, మనల్ని ఉత్సాహంగా ఉంచుతుందని నమ్ముతాం. అయితే రాత్రిపూట కాఫీ లేదా కెఫీన్ ఆధారిత పానీయాలు తీసుకోవడం వల్ల కేవలం నిద్ర పట్టకపోవడమే కాదు.. అంతకంటే ప్రమాదకరమైన మానసిక మార్పులు చోటుచేసుకుంటాయని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రాత్రివేళల్లో కెఫీన్ తీసుకోవడం వల్ల ప్రవర్తనలో ఆవేశం విపరీతంగా పెరుగుతుందని, ముఖ్యంగా పురుషుల కంటే మహిళల్లోనే ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని ఎల్ పాసోలోని టెక్సాస్ విశ్వవిద్యాలయం పరిశోధకులు తేల్చారు. ఈ షాకింగ్ అధ్యయనం ప్రముఖ ఐసైన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది.మెదడుపై రాత్రి కెఫీన్ దాడి.. పగలైతే ఓకే టెక్సాస్ యూనివర్సిటీ పరిశోధన ప్రకారం.. రాత్రిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు మన మెదడు తనను తాను నియంత్రించుకునే సెల్ఫ్ కంట్రోల్ శక్తిని క్రమంగా కోల్పోతుంది. దీనివల్ల లాజికల్‌గా ఆలోచించకుండా ఆవేశపూరితంగా నిర్ణయాలు తీసుకోవడం, అనవసరమైన రిస్కులు ఫేస్ చేయడం వంటి నెగెటివ్ ప్రవర్తన పెరుగుతుంది. అయితే ఇక్కడే సైంటిస్టులు ఒక ఆశ్చర్యకరమైన విషయాన్ని గమనించారు. ఇదే కెఫీన్‌ను పగటిపూట తీసుకున్నప్పుడు మనుషుల ప్రవర్తనలో ఎలాంటి మార్పులు కనిపించలేదు. అంటే కెఫీన్ తీసుకునే సమయం మన మెదడు పనితీరును, విచక్షణను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది.

మహిళలపైనే ఆ ప్రభావం ఎక్కువ.. ఎందుకు? ఈ అధ్యయనంలో ఒక కీలకమైన జెండర్ వ్యత్యాసం వెలుగుచూసింది. పురుషులతో పోలిస్తే మహిళల్లో రాత్రిపూట కాఫీ తాగడం వల్ల వచ్చే ఆవేశం, చిరాకు చాలా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.